


AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక




సంపుటి : 02 సంచిక : 267, ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, శనివారం 26-10-2024 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

## చెక్‌పోస్టుపై ఉగ్రవాదుల దాడి.. నలుగురు భద్రతా సిబ్బంది మృతి



చెక్‌పోస్టుపై ఉగ్రవాదులు) దాడి చేయడంతో నలుగురు పాక్ భద్రతా సిబ్బంది మృతి చెందారు.

చెక్‌పోస్టుపై ఉగ్రవాదులు) దాడి చేయడంతో నలుగురు పాక్ భద్రతా సిబ్బంది మృతి చెందారు. ఈ ఘటన పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తుంక్వా చెక్‌పోస్టు వద్ద చోటు చేసుకుంది.(ప్రావిన్స్‌లో తమ చెక్‌పోస్టుపై ఉగ్రవాదులు గురువారం దాడి చేయడంతో కనీసం నలుగురు మిగతా 2లో

## ప్రోత్సాహకం భారీగా తగ్గినా... 63 శాతం పెరిగిన సత్య నాదెళ్ల వేతనం!

79.1 మిలియన్ డాలర్లు అందుకోనున్న సత్య నాదెళ్ల

31 శాతం పెరిగిన మైక్రోసాఫ్ట్ షేర్లు

ప్రోత్సాహకంలో 5.5 మిలియన్ డాలర్ల కోత




జూన్ 30తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి గాను మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల 79.1 మిలియన్ డాలర్ల వేతనం అందుకోనున్నారు. 2023 ఆర్థిక సంవత్సరంలో అందుకున్న 48.5 మిలియన్ డాలర్లతో పోలిస్తే ఇది 63 శాతం ఎక్కువ. ఈ విషయాన్ని కంపెనీ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో వెల్లడించింది.జూన్‌తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో మిగతా 2లో

## ఈనెల 29 నుంచి ఉచిత గ్యాస్ బుకింగ్స్ - 48 గంటల్లోపు నగదు జమ



- దీపావళి పండుగ నుండి ఆంధ్రప్రదేశ్‌లో ఉచిత గ్యాస్ పంపిణీ కార్యక్రమం ప్రారంభం కానుంది.
- ఈనెల 29 నుంచి ఉచిత గ్యాస్ బుకింగ్స్ ప్రారంభమవుతాయని చెప్పారు.
- శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి గ్యాస్‌ను బుక్ చేసుకోవచ్చన్నారు

అమరావతి : దీపావళి పండుగ నుండి ఆంధ్రప్రదేశ్‌లో ఉచిత గ్యాస్ పంపిణీ కార్యక్రమం ప్రారంభం కానుంది. ఈ పథకానికి సంబంధించిన వివరాలను పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వివరించారు. మిగతా 2లో

## వైఎస్సార్ అభిమానులకు షర్మిల
# మూడు పేజీల బహిరంగ లేఖ

జగన్ ఏదైనా నమ్మించ గలడు..

ఏపీ మాజీ సీఎం జగన్‌పై వైఎస్ షర్మిల మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు వైఎస్సార్ అభిమానులకు 3 పేజీల బహిరంగ లేఖ రాశారు.

వైఎస్ అభిమానులకు వాస్తవాలు తెలియజేసే ప్రయత్నంలో భాగంగానే ఈ లేఖ రాసినట్లు పేర్కొన్నారు."ఈరోజు పొద్దున సాక్షి పేపర్ చూశాను.

సాక్షి మీడియా జగన్ మోహన్ రెడ్డి చేతిలో ఉంది.




అమరావతి: ఏపీ మాజీ సీఎం జగన్‌పై వైఎస్ షర్మిల మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు వైఎస్సార్ అభిమానులకు 3 పేజీల బహిరంగ లేఖ రాశారు. వైఎస్ అభిమానులకు వాస్తవాలు తెలియజేసే ప్రయత్నంలో భాగంగానే ఈ లేఖ రాసినట్లు పేర్కొన్నారు."ఈరోజు పొద్దున సాక్షి పేపర్ చూశాను. సాక్షి మీడియా జగన్ మోహన్ రెడ్డి చేతిలో ఉంది. కాబట్టి ఏదైనా నమ్మించగలరు. అయినా వైఎస్సార్ అభిమానులకు అసలు వాస్తవాలు తెలియజేసే ప్రయత్నం నాది. అమ్మ వైఎస్ విజయమ్మ, నాన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి గురించి ఒక పుస్తకం రాశారు. అందులో నాన్న గురించి ప్రత్యేకంగా ఒక మాట రాశారు. 'రాజశేఖర్ రెడ్డి గారికి లోకం అంతా ఒకెత్తయితే.. తన బిడ్డ షర్మిల ఒకెత్తు అని రాశారు. నాన్నకు నేనంటే ప్రాణం. నాన్న నన్ను ఎప్పుడూ ఆడపిల్ల కదా అని చిన్న చేసో, మిగతా 2లో

## నీది గాని ఆస్తి కోసం ఎవరితో చేతులు కలిపావు తల్లీ నువ్వు?



జగన్-షర్మిల ఆస్తి వివాదంపై రాచమల్లు స్పందన

షర్మిల... చంద్రబాబు, రేవంత్, సునీతలతో చేయి కలిపిందని ఆరోపణ

జగన్ ను మళ్లీ జైలుకు పంపాలనుకుంటున్నారా? అంటూ ఆగ్రహం

జగన్-షర్మిల ఆస్తుల వివాదంపై వైసీపీ మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి స్పందించారు. మిగతా 2లో

## దాచేపల్లిలో డయేరియా పరిస్థితిపై మంత్రి నారాయణ సమీక్ష



పల్నాడు జిల్లా దాచేపల్లిలో డయేరియా పరిస్థితిపై పురపాలక శాఖ మంత్రి నారాయణ శుక్రవారం ఉదయం సమీక్ష సమావేశం నిర్వహించారు.

ప్రస్తుతం దాచేపల్లిలో డయేరియా అదుపులోనే ఉందని మంత్రికి కలెక్టర్ చెప్పారు.

కొత్తగా ఎలాంటి కేసులు నమోదు కాలేదని వెల్లడించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆరుగురి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని వైద్యాధికారులు తెలిపారు.

స్థానికంగా ఉన్న బోర్లను మూసివేసి నగరపంచాయతీ అధికారులు ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా చేస్తున్నారు.

అమరావతి, : పల్నాడు జిల్లా దాచేపల్లిలో డయేరియా పరిస్థితిపై పురపాలక శాఖ మంత్రి నారాయణ శుక్రవారం ఉదయం సమీక్ష సమావేశం నిర్వహించారు. పల్నాడు జిల్లా కలెక్టర్‌తో పాటు మిగతా 2లో

## అనుమతులు ఉన్న వాటిని హైడ్రా కూల్చివేయదు




- హైడ్రా కూల్చివేతలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు
- అనుమతులు ఉన్న వాటిని హైడ్రా కూల్చివేయదని స్పష్టీకరణ
- హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి నగరంగా నిలపడమే లక్ష్యమని వ్యాఖ్య
- యుద్ధ ప్రాతిపదికన మెట్రో విస్తరణ చేస్తున్నట్లు వెల్లడి

హైడ్రా కూల్చివేతలకు సంబంధించి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. అనుమతులు ఉన్న వాటిని హైడ్రా కూల్చివేయదని స్పష్టం చేశారు. హైడ్రా కూల్చివేతలపై బీఆర్ఎస్, బీజేపీ సహా విపక్షాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. మిగతా 2లో

## ఆదాయం తగ్గింది..
# మార్చి దాకా అడగొద్దు

### ఆర్థిక అంశాల పరిశీలన ఏదైనా ఆ తరువాతే..

- ఉద్యోగ, ఉపాధ్యాయ జేఏసీకి స్పష్టం చేసిన సీఎం రేవంత్‌రెడ్డి
- కొన్నాళ్లుగా వివిధ శాఖల ఆదాయం తగ్గింది
- ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉంది
- ఆదాయం పెంచుకునేందుకు సహకరించండి
- ఆర్థికేతర సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపుతాం..
- డీఏలు ఇచ్చే అంశంపై ఆలోచన చేస్తాం
- 317 జీవో సమస్యలను పరిష్కరిస్తామని హామీ
- ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి భట్టి సారథ్యంలో మంత్రుల కమిటీ ఏర్పాటు



హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని.. వచ్చే మార్చి 31 వరకు ఎలాంటి ఆర్థికపరమైన ఒత్తిడులు చేయవద్దని ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆర్థికేతర అంశాలను తక్షణమే పరిష్కరించేందుకు సర్కారు సిద్ధంగా ఉందని.. దీనికి సంబంధించి మంత్రులతో కమిటీ వేస్తున్నామని తెలిపారు. అపరిష్కృతంగా ఉన్న తమ

## మూసీ పక్కన టెంపుల్స్
# కూల్చే దమ్ముందా?

- వచ్చే నెలలో చర్లపల్లి రైల్వేస్టేషన్ ప్రారంభం: కిషన్‌రెడ్డి
- మూసీ పక్కన ఉన్న దేవాలయాలను కూల్చే దమ్ము ఉందా రేవంత్ ఉందా? అని ప్రశ్నించారు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి. పైసా, పైసా కూడబెట్టుకుని కట్టుకున్న పేదల గూడును కూల్చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.
- మహిళలకు, రైతులకు హామీలు ఇచ్చి మభ్యపెట్టి ఓట్లు వేయించుకున్నారని తీవ్ర విమర్శలు చేశారు.
- తెలంగాణ బీజేపీ నేతలు ఇందిరా పార్క్ వద్ద మూసీ పరివాహక ప్రాంత బాధితులకు మద్దతుగా 'చేయి చేసిన కీడు-మూసీ బాధితులకు బీజేపీ తోడు పేరుతో ధర్నా కార్యక్రమం చేపట్టారు.



హైదరాబాద్: మూసీ పక్కన ఉన్న దేవాలయాలను కూల్చే దమ్ము ఉందా రేవంత్ ఉందా? అని ప్రశ్నించారు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి. పైసా, పైసా కూడబెట్టుకుని కట్టుకున్న పేదల గూడును కూల్చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే.. మహిళలకు, రైతులకు హామీలు ఇచ్చి మభ్యపెట్టి ఓట్లు వేయించుకున్నారని తీవ్ర విమర్శలు చేశారు.తెలంగాణ బీజేపీ నేతలు ఇందిరా పార్క్ వద్ద మూసీ పరివాహక ప్రాంత బాధితులకు మద్దతుగా 'చేయి చేసిన మిగతా 2లో

## జమ్మూ కాశ్మీర్ లో శాంతి భద్రతలను నెలకొల్పడంలో కేంద్రం విఫలం అయింది



- గురువారం సాయంత్రం.. జమ్మూ కాశ్మీర్ లోని గుల్‌మార్గ్‌లో సైనిక వాహనం ఉగ్రవాదులు దాడి చేయగా.. మొత్తం ఐదుగురు జవాన్లు మృతి చెందిన విషయం తెలిసిందే.
- ఈ ఘటనపై కాంగ్రెస్ ఎంపీ, పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ట్విట్టర్ స్పందించారు.

గురువారం సాయంత్రం.. జమ్మూ కాశ్మీర్ లోని గుల్‌మార్గ్‌లో సైనిక వాహనం ఉగ్రవాదులు దాడి చేయగా..మొత్తం ఐదుగురు జవాన్లు మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా ఈ ఘటనపై కాంగ్రెస్ ఎంపీ, పార్లమెంట్ ప్రతిపక్ష నేత మిగతా 2లో

## మోదీ, జిన్‌పింగ్ భేటీ సఫలం..
# భారత బోర్డర్‌లో కీలక పరిణామం

జర్మనీ వీసాలు 20వేలు నుంచి 90 వేలకు పెంపు.. ప్రధాని మోదీ వెల్లడి

భారత్, చైనా సరిహద్దుల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. తూర్పు లడఖ్ ప్రాంతం నుంచి రెండు దేశాల బలగాలు వెనక్కి వెళ్తున్నట్లు భారత రక్షణ శాఖ అధికారులు వెల్లడించారు.

తూర్పు దిశగా చైనా బలగాలు వెనక్కి వెళ్తున్నట్లు పేర్కొన్నారు. అయితే, ఇటీవల బ్రిక్స్ సమావేశాల సందర్భంగా ఇరు దేశాల మధ్య జరిగిన కీలక ఒప్పందాల్లో భాగంగానే బలగాలు వెనక్కి వెళ్తున్నట్లు స్పష్టం చేసింది.



ఢిల్లీ: భారత్, చైనా సరిహద్దుల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. తూర్పు లడఖ్ ప్రాంతం నుంచి రెండు దేశాల బలగాలు వెనక్కి వెళ్తున్నట్లు భారత రక్షణ శాఖ అధికారులు వెల్లడించారు. తూర్పు దిశగా చైనా బలగాలు వెనక్కి వెళ్తున్నట్లు పేర్కొన్నారు. అయితే, ఇటీవల బ్రిక్స్ సమావేశాల సందర్భంగా ఇరు దేశాల మధ్య జరిగిన కీలక ఒప్పందాల్లో భాగంగానే బలగాలు వెనక్కి వెళ్తున్నట్లు స్పష్టం చేసింది.రష్యాలో జరిగిన బ్రిక్స్ సమావేశాల సందర్భంగా భారత్, చైనా మధ్య కీలక ఒప్పందాలు జరిగాయి. ఈ సందర్భంగా భారత్, చైనా మధ్య మిగతా 2లో

# ఆదాయం తగ్గింది.. మార్చి దాకా అడగొద్దు

కోసం ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ఐక్య కార్యాచరణ కమిటీ (జేఏసీ)ఆందోళన బాట పడతామని హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జేఏసీ ప్రతినిధులతో సీఎం రేవంత్ గురువారం సమావేశమయ్యారు. సుమారు రెండున్నర గంటల పాటు జరిగిన ఈ చర్చల్లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు. సమావేశానికి జేఏసీ నుంచి హాజరైన 36 మందికి మాట్లాడే అవకాశం కల్పించారు. వారు చెప్పిన అంశాలు, సమస్యలను విన్నారు. అనంతరం ఉద్యోగ, ఉపాధ్యాయ ప్రతినిధులను ఉద్దేశించి సీఎం రేవంత్ 15 నిమిషాల పాటు మాట్లాడారు. సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని చెప్పారు.

### డీఏలపై ఆలోచన చేస్తాం..

ప్రభుత్వం ఇవ్వాల్సిన 5 డీఏలను తక్షణమే విడుదల చేయాలని సమావేశంలో ఉద్యోగ, ఉపాధ్యాయ జేఏసీ ప్రతినిధులు డిమాండ్ చేశారు. కనీసం మూడు డీఏలను వెంటనే ఇవ్వాలని.. 26న జరిగే మంత్రివర్గ సమావేశంలో డీఏలపై ప్రకటన చేయాలని కోరారు. దీనిపై సీఎం రేవంత్ స్పందిస్తూ.. సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామని, ఏమాత్రం వీలైనా ఎంతో కొంత న్యాయం చేసేందుకు ప్రయత్నిస్తామని చెప్పారు. పెండింగ్ బిల్లులు, నగదు రహిత ఆరోగ్య కార్డుల జారీ అంశాన్ని సీరియస్‌గా పరిశీలిస్తున్నామని తెలిపారు. డీఏల విషయంలో ప్రభుత్వానికి ఒకట్రెండు రోజులు సమయం ఇవ్వాలని కోరారు.

### 317 జీవో సమస్యలను పరిష్కరిస్తాం..

స్థానిక జిల్లాలకు ఉద్యోగుల బదిలీ కోసం తీసుకొచ్చిన 317 జీవోతో ఏర్పడ్డ సమస్యలను పరిష్కరిస్తామని ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సీఎం రేవంత్ భరోసా ఇచ్చారు. ఈ అంశంపై ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉప సంఘం ఇచ్చిన సీల్డ్ కవర్ నివేదికను శుక్రవారం ఉద్యోగ ప్రతినిధుల ముందే తెరుస్తామని చెప్పారు. అందులోని అంశాలను పరిశీలించి, తగిన సలహాలు ఇస్తే.. సమస్యలన్నీ పరిష్కారం అయ్యే దిశగా కేబినెట్‌లో నిర్ణయం తీసుకుంటామన్నారు.

### భట్టి నేతృత్వంలో మంత్రుల కమిటీ..

ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో.. మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబులతో కమిటీ వేస్తున్నట్టు సీఎం రేవంత్ వెల్లడించారు. దీపావళి పండుగ తర్వాత ఈ కమిటీ సంఘాల నేతలతో సంప్రదింపులు జరుపుతుందని.. ఈ క్రమంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వానికి సూచనలు చేస్తుందని తెలిపారు. సమావేశంలో జేఏసీ అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు, అదనపు కార్యదర్శి జనరల్ పింగిలి శ్రీపాల్‌రెడ్డి, కో%-%చైర్మన్ చావా రవితోపాటు పలు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

### సీఎంకు సమస్యలు వివరించాం

ఉద్యోగ, ఉపాధ్యాయ ప్రతినిధులంతా సీఎంతో నేరుగా మాట్లాడారు. అన్ని సమస్యలను ఆయన ముందు పెట్టారు. తొలి సమావేశం సుహృద్భావ వాతావరణంలోనే జరిగింది. సమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం సహకరిస్తుందని భావిస్తున్నాం.

### కనీసం రెండు డీఏలైనా ఇవ్వాలి

తక్షణమే రెండు డీఏలైనా ఇస్తే ఉద్యోగులకు ప్రభుత్వంపై నమ్మకం కుదురుతుంది. ప్రతీ దానికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితితో ముడిపెట్టడం సరికాదు. ప్రభుత్వంతో కలిసి ప్రజలకు సేవ చేసేందుకు ఉద్యోగులు అన్నివేళలా కృషి చేస్తారు.

### కొంత సానుకూలం

సానుకూల వాతావరణంలో చర్చలు జరిగాయి. ప్రభుత్వం మార్చి 31 వరకూ సమయం కావాలని కోరింది. ఇది న్యాయమైన కోరికే. అయితే, పెండింగ్‌లో ఉన్న 5 డీఏల విషయంలో కనీసం రెండు ఇవ్వడానికి కేబినేట్ నిర్ణయం తీసుకుంటుందని భావిస్తున్నాం.

### సీపీఎస్ వెంటనే రద్దు చేయాలి

ప్రభుత్వంపై నయాపైసా భారం పడని కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్)ను వెంటనే రద్దు చేయాలి. సీపీఎస్‌తో రెండు దశాబ్దాలుగా సామాజిక భద్రత లోపిస్తోంది. భవిష్యత్తులోనూ ఇది అధిక భారంగా మారుతుంది. కాంగ్రెస్ పాలనలో ఉన్నప్పుడు రాజస్థాన్, ఛత్తీస్‌గడ్, జార?ండ్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాలు ఈ విధానాన్ని రద్దు చేశాయి. రాష్ట్రంలోనూ సీపీఎస్‌ను రద్దు చేస్తే ఎల్బీ స్టేడియంలో రెండు లక్షల కుటుంబాలతో ధన్యవాదాలు తెలుపుతాం.

# వైఎస్సార్ అభిమానులకు షర్మిల మూడు పేజీల బహిరంగ లేఖ




తక్కువ చేసో చూడలేదు. నాన్న బతికి ఉన్నన్ని రోజులూ ఒకే మాట అనేవారు. 'నా' నలుగురు గ్రాండ్ చిల్డ్రన్ నాకు సమానం.

నలుగురు గ్రాండ్ చిల్డ్రన్‌కూ సమాన వాటా.. అది వైఎస్సార్ మ్యాండేట్

వైఎస్సార్ బతికి ఉండగా స్థాపించిన అన్ని కుటుంబ వ్యాపారాల్లో నలుగురు గ్రాండ్ చిల్డ్రన్‌కూ సమాన వాటా ఉండాలి. రాజశేఖర్ రెడ్డి ఉండగా స్థాపించిన అన్ని వ్యాపారాలు కుటుంబ వ్యాపారాలే. అవి జగన్ మోహన్ రెడ్డి సొంతం కాదు. ఉన్న అన్ని కుటుంబ వ్యాపారాలకు జగన్ 'గార్డియన్' మాత్రమే. అన్ని వ్యాపారాలు నలుగురు చిన్న బిడ్డలకు సమానంగా పంచి పెట్టాల్సిన బాధ్యత ఆయనదే. ఇది రాజశేఖర్ రెడ్డి మ్యాండేట్. వైఎస్సార్ ఈ ఉద్దేశం ఆయన బిడ్డలమైన మాకు, ఆయన భార్యకు, కేవీపీ రామచంద్రరావు, వైవీ సుబ్బారెడ్డి, విజయ సాయిరెడ్డి సహా సన్నిహితులందరికీ స్పష్టంగా తెలుసు. నాన్న బతికి ఉండగా స్థాపించిన అన్ని వ్యాపారాల్లో సరస్వతి, భారతి సిమెంట్స్, సాక్షి మీడియా, క్లాసిక్ రియాలిటీ, యలహంక ప్రాపర్టీ, ఇలాంటివి ఏవైనా.. నలుగురు గ్రాండ్ చిల్డ్రన్‌కు సమాన వాటా ఉండాలన్నది వైఎస్ఆర్ మ్యాండేట్.

జగన్ చెబుతున్నవన్నీ కుటుంబ ఆస్తులే..

ఒక్క సండూర్ మినహా రాజశేఖర్ రెడ్డి బతికున్నంత వరకు ఏ ఒక్క ఆస్తి పంపకం కూడా జరగలేదు. వైఎస్సార్ హఠాత్తుగా మరణించారు. తర్వాత కూడా ఏ ఆస్తి పంపకాలు జరగలేదు. ఈరోజు వరకు నాకు న్యాయంగా రావాల్సిన ఒక్క ఆస్తి కూడా నా చేతుల్లో లేదు. స్వార్జితం అని జగన్ మోహన్ రెడ్డి చెబుతున్న ఆస్తులన్నీ కుటుంబ ఆస్తులే. రాజశేఖర్ రెడ్డి బతికి ఉన్నప్పుడే ఆస్తులు పంపిణీ చేశారనేది అవాస్తవం. ఈరోజు సాక్షిలో చూపినట్లుగా మా తాతల ఆస్తి చిన్నప్పుడే నా పేరు మీద పెట్టినంత మాత్రాన, అది నాన్న నాకు పంచిన ఆస్తి కాదు. ఇతరులతో ఒక వ్యాపారంలో చిన్న భాగం నా పేరు మీద పెడితే అది ఆస్తి పంచి ఇచ్చినట్లు కాదు. ఆస్తి పంచడం అంటే ఇవిగో ఈ ఆస్తులు.. నీకు ఇక ఇంతే అని మా నాన్న నాకు చెప్పి ఉంటే అది ఆస్తి పంచేయడమంటే..! నేను జగన్ మోహన్ రెడ్డి ఆస్తుల్లో వాటా అడుగుతున్నాను అనేది హాస్యాస్పదం. ఇవన్నీ కుటుంబ ఆస్తులు కనుక రాజశేఖర్ రెడ్డి నలుగురు చిన్న బిడ్డలకు సమానంగా పంచాలి అనుకున్నారు. కాబట్టే ఈ రోజు వరకు వీటి గురించి మాట్లాడుతున్నాం.

ఏ స్వార్థం లేకుండా ఆయన పార్టీని భుజాలపై మోశాను..

నాకంటూ వ్యక్తిగతంగా ఈ ఆస్తులపై మోజు లేదు. వీళ్లు పెట్టిన హింసలకు ఈ ఆస్తులు కావాలనే కోరిక కూడా లేదు. కేవలం నా బిడ్డలకు ఈ ఆస్తులు చెందాలి అనేది రాజశేఖర్ రెడ్డి అభిమతం గనుక.. ఈ రోజు వరకు కూడా అమ్మైనా, నేనైనా తపన పడుతున్నాం. ఇప్పటికీ అమ్మ వెయ్యి సార్లు వీళ్లను అడిగి ఉంటుంది. వందల కొద్దీ లేఖలు రాసి ఉంటుంది. అయినా నా బిడ్డలకు చెందాల్సిన ఆస్తిలో ఒక్కటి కూడా ఇవ్వలేదు. రాజశేఖర్ రెడ్డి చనిపోయిన తర్వాత 10 ఏళ్లు జగన్ ఇబ్బందులు పడితే, అవి నా ఇబ్బందులు అనుకొని.. నా శక్తికి మించిన సాయం చేశాను. తోడబుట్టిన వాడికోసం నా బిడ్డలను సైతం పక్కనపెట్టి ఆయన్ను, ఆయన పార్టీని ఏ స్వార్థం లేకుండా నా భుజాల మీద మోశాను. ఆ 10 ఏళ్లు నా అవసరం ఉంది అనుకున్నారో.. ఏమో.. నన్ను బాగానే చూశారు. పెద్ద కూతురు అన్నారు. రాజశేఖర్ రెడ్డి ఊహించినట్లుగానే గ్రాండ్ చిల్డ్రన్ నలుగురు సమానం అన్నట్లుగానే వ్యవహరించారు. ఆ 10 ఏళ్లలో రూ. 200 కోట్లు ఇచ్చామని చెప్తున్నది ఇందులో భాగంగానే. ఆ 10 ఏళ్లు నా బిడ్డలకు సమాన వాటా ఉందని గుర్తిస్తూ.. కంపెనీలోని డివిడెండ్‌లో సగం వాటా నాకు ఇవ్వడమే ఈ రూ. 200 కోట్లు. వాళ్లు చేసింది ఉపకారం కాదు. ప్రేమతో ఇచ్చింది అంతకంటే కాదు. నాకు సమాన వాటా ఉంది కాబట్టి డివిడెండ్‌లో సగం వాటా ఇచ్చారు. అది కూడా అప్పుగా చూపించమన్నారు" అని లేఖలో వైఎస్ షర్మిల పేర్కొన్నారు.వైఎస్సార్ కుటుంబంలో ఆస్తుల తగాదా రోజురోజుకూ ముదురుతుంది. వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ అతడి చెల్లెలు ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ( మధ్య ఆస్తుల పంపకంపై బహిరంగ యుద్ధం జరుగుతుంది. ఈ సందర్భంగా వైఎస్సార్ అభిమానులు వాస్తవాలను గ్రహించాలంటూ మూడు పేజీల లేఖను శుక్రవారం విడుదల చేశారు.జగన్ ఏదైనా నమ్మించగలడంటూ లేఖను ప్రారంభించిన ఆమె వైఎస్ రాజశేఖర్‌రెడ్డి బతికున్న కాలం నుంచి నేటి వరకు జరిగిన ఆస్తుల విషయంలో జరిగిన అంశాలను ఆమె ప్రస్తావించారు. రాజశేఖర్‌రెడ్డి స్థాపించిన అన్ని వ్యాపారాలు కుటుంబ వ్యాపారాలేనని, వాటికి జగన్‌మోహన్ రెడ్డి సొంతం కాదని, ఉన్న అన్ని కుటుంబ వ్యాపారాలకు జగన్ గార్డియన్ మాత్రమేనని స్పష్టం చేశారు.వైఎస్సార్ బ్రతికి ఉన్నంత వరకు ఏ ఒక్క ఆస్తి పంపకం కూడా జరగలేదని, ఈరోజు వరకు నాకు న్యాయంగా రావాల్సిన ఒక ఆస్తి కూడా నా చేతుల్లో లేదని వాపోయారు. నాన్న చనిపోయిన తరువాత జగన్ ఇబ్బందులు పడితే నా శక్తికి మించి సహాయం చేశానని, ఆయన స్థాపించిన పార్టీని ఏ స్వార్థం లేకుండా నా భుజాల మీద మోశానని పేర్కొన్నారు.

జగన్ సీఎం అయిన వెంటనే గుర్తు పట్టలేనంతగా మారిపోయారు..

2019లో జగన్ సీఎం అయిన వెంటనే గుర్తు పట్టలేనంతగా మారిపోయారని లేఖలో ఆరోపించారు. సీఎం అయిన నెలరోజులకే విడిపోదాం అంటూ ఇజ్రాయిల్ పర్యటనలో ప్రతిపాదన పెట్టారని అన్నారు. అమ్మ విజయలక్ష్మి మీద ఎన్‌సీఎల్‌టీలో కేసు పెట్టిన విషయం బయటకు వస్తే కుటుం ప్రతిష్ట బజారున పడుతుందన భయంతో తాము మాట్లాడలేదని అన్నారు. ఒక కుమారుడు తన తల్లికి తీసుకురాకూడని పరిస్థితిని తీసుకువచ్చారని విమర్శించారు. కుటుంబ బంధం, స్నేహ బంధంతో మనుషులు ఒక్కటవుతారు. కానీ ఆంధ్ర రాష్ట్రంలో వైఎస్సార్ బంధం ఏర్పరుచుకున్న ప్రతి వైఎస్సార్ బంధువుకి వివరణ ఇస్తున్నానని వెల్లడించారు .


# మూసీ పక్కన టెంపుల్స్ కూల్చే దమ్ముందా?

కీడు-మూసీ బాధితులకు బీజేపీ తోడు పేరుతో ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఎమ్మెల్యేలు, నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌కు సవాల్ చేస్తున్నాను. మూసీ పరివాహక ప్రాంతాల్లో బాధితులతో నివాసం ఉండటానికి మేం సిద్ధం. చంచల్ గూడ, చర్లపల్లి జైలుకు వెళ్ళడానికి మేం రెడీ. మూసీ ప్రక్షాళనకు, సుందరీకరణకు మేం వ్యతిరేకం. పేద ప్రజల గూడు లేకుండా చేయవద్దని కోరుతున్నాను.మూసీకి రెండు వైపులా రిటైనింగ్ వాల్ కట్టండి. రేవంత్ అధికారంలోకి వచ్చి 10 నెలలు కావస్తున్నా ఒక్క పేద వాడి ఇంటి పనికి కూడా శంకుస్థాపన చేయలేదు. పైసా, పైసా కూడబెట్టుకుని కట్టుకున్న పేదల గూడును కూల్చేస్తున్నారు. కష్టపడి కట్టుకున్న ఇళ్ళు కూల్చివేస్తుంటే ఏం చేయాలో తెలియక బాధితులు బిక్కుబిక్కుమంటున్నారు. పేద ప్రజలకు అండగా నిలబడే కార్యక్రమం బీజేపీ చేస్తుంది. మహిళలకు, రైతులకు హామీలు ఇచ్చి మభ్యపెట్టి ఓట్లు వేయించుకున్నారు. మూసీ సుందరీకరణ కోసం గత ప్రభుత్వం కూడా పేదలను భయభ్రాంతులకు గురిచేశారు. బీఆర్ఎస్ బాటలోనే రేవంత్ రెడ్డి నడుస్తున్నారు. బీజేపీ నేతలు మూసీ పరివాహక ప్రాంత ప్రజల్లో పర్యటించి.. వారి బాధలు తెలుసుకున్నారు. మూసీ పరివాహక ప్రాంతంలో కమర్షియల్ కాంప్లెక్స్‌లు కట్టాలని రేవంత్‌కు కల వచ్చినట్టుంది.రేవంత్‌కి మరో సవాల్ చేస్తున్నా.. మూసీ పక్కన ఉన్న దేవాలయాలను కూల్చే దమ్ము ఉందా?. మూసీ పరివాహక ప్రాంతం గురించి రేవంత్‌కి తెలుసా?. మూసీ పక్కన అనేక మైసమ్మ దేవాలయాలు, పోచమ్మ దేవాలయాలు, ముత్యాలమ్మ దేవాలయాలు ఉన్నాయి. వాటిని కూల్చేసే దమ్ముందా? అని ప్రశ్నించారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అధ్యక్షతన తెలంగాణ, కర్ణాటక ఎంపీలతో దక్షిణ మధ్య రైల్వే అధికారుల భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఎంపీలు సురేష్ రెడ్డి, కావ్య, రఘునందన్, డీకే అరుణ పాల్గొన్నారు. నియోజకవర్గాల వారీగా రైల్వే అభివృద్ధిపై చర్చించారు. రైళ్ల హాల్డింగ్, కొత్త రైల్వే లైన్లతో పాటు అండర్ పాసులు, బ్రిడ్జిల నిర్మాణంపై చర్చ జరిగింది.ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యానికి అనుగుణంగా దక్షిణ మధ్య రైల్వే పరిధిలో 90 శాతం రైల్వేలైన్ల విద్యుదీకరణ ప్రక్రియను పూర్తి చేసేలా ముందుకెళ్తున్నామని.. 40 రైల్వేస్టేషన్లను అభివృద్ధి చేస్తామన్నారు. వరంగల్‌లో రూ.650 కోట్లతో రైల్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్ ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు.గతంలో ఎన్నడూ లేని విధంగా దక్షిణ మధ్య రైల్వేకు బడ్జెట్‌లో కేటాయింపులు పెంచాం. దక్షిణ మధ్య రైల్వే పరిధిలో 5 వందే భారత్ రైళ్లు ఉన్నాయి. రానున్న రోజుల్లో మరిన్ని వందే భారత్ రైళ్లు తీసుకొస్తాం. రూ.720 కోట్లతో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులు వేగవంతగా జరుగుతున్నాయి. వచ్చే ఏడాది డిసెంబర్ నాటికి పనులు పూర్తవుతాయి. రూ. 430 కోట్లతో చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను త్వరలోనే అందుబాటులోకి తీసుకొస్తాం. కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్ నుంచి యాదాద్రి వరకు ఎంఎంటీఎస్ సేవలు పొడిగించాలని నిర్ణయం తీసుకుంది. ఇందుకు మరో రూ.650 కోట్లు కావాల్సి ఉంటుందని కిషన్‌రెడ్డి వెల్లడించారు.జంట



నగరాల నుంచి యాదాద్రి లక్ష్మీనృసింహస్వామి ఆలయ దర్శనానికి వెళ్లే భక్తులకు సౌకర్యాలు కల్పిస్తున్నాం. ఎంఎంటీఎస్ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం సుమారు 800 కోట్ల రూపాయలు ఇవ్వాల్సి ఉంది. రైల్వే అభివృద్ధి పనుల్లో రాష్ట్ర ప్రభుత్వం వెనుకడుగు వేసి, చేతులెత్తేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం సహకరించకపోయినా ఎంఎంటీఎస్ సెకండ్ ఫేజ్ కింద సర్వీసును పొడిగిస్తున్నాం. మొత్తం దక్షిణ మధ్య రైల్వే పరిధిలో రూ.33 వేల కోట్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఈ ఏడాది రైల్వే పనుల కోసం సుమారు 6 వేల కోట్లు బడ్జెట్ మంజూరు అయింది" అని కిషన్‌రెడ్డి తెలిపారు.

# మోదీ, జిన్‌పింగ్ భేటీ సఫలం.. భారత బోర్డర్‌లో కీలక పరిణామం



వాస్తవాధీన రేఖ(ఎల్ఏసీ) ఉద్రిక్తతలకు ముగింపు పలికేలా రెండు దేశాలు నిర్ణయం తీసుకున్నాయి. ఇందులో భాగంగానే సరిహద్దుల్లో బలగాల ఉపసంహరణ ప్రక్రియ శుక్రవారం ప్రారంభమైందని భారత రక్షణశాఖ అధికారులు వెల్లడించారు. తూర్పు లధఖ్ సెక్టార్‌లోని రెండు కీలక ప్రాంతాలైన డెమ్చోక్, డెస్పాంగ్ నుంచి రెండు దేశాల బలగాలు వెనక్కి వెళ్తున్నట్టు అధికారులు చెప్పారు.అలాగే, ఈ ప్రాంతంలోని సైనిక సామగ్రి, ఇతర పరికరాలను భారత బలగాలు వెనక్కి తీసుకొస్తున్నట్టు పేర్కొన్నారు. లడఖ్ నుంచి పశ్చిమ దిశగా భారత బలగాలు, తూర్పు దిశగా చైనా బలగాలు వెనక్కి వెళ్తున్నాయి. ఇదే సమయంలో ఎల్ఏసీ వద్ద ఏర్పాటు చేసిన తాత్కాలిక నిర్మాణాలను కూడా ఇరు దేశాల బలగాలు తొలగిస్తున్నట్లు వెల్లడించారు. రెండు దేశాల బలగాలు అక్కడ నుంచి వెళ్లిపోయిన తర్వాత మరికొన్ని రోజుల్లోనే డెస్పాంగ్, డెమ్చోక్ ప్రాంతాల్లో పెట్రోలింగ్‌ను మళ్లీ ప్రారంభించనున్నట్టు సమాచారం.ఇదిలా ఉండగా.. తూర్పు లడఖ్‌లోని గాల్వాన్ లోయలో 2020 జూన్ 15న భారత్-చైనా సైనికుల మధ్య జరిగిన తీవ్ర ఘర్షణ ఉద్రిక్త పరిస్థితులకు దారి తీసింది. ఈ సందర్భంగా భారత్‌కు చెందిన 20 మంది జవాన్లు వీర మరణం పొందారు. ఇదే సమయంలో చైనా కూడా తన సైన్యాన్ని కోల్పోయింది. దీంతో, నాటి నుంచి ఎల్ఏసీ వెంబడి రెండు దేశాల బలగాలు భారీ సంఖ్యలో మోహరించాయి. అయితే, గాల్వాన్ దాడిలోనే తెలంగాణకు చెందిన కల్నల్ సంతోష్ బాబు వీర మరణం పొందారు.నైపుణ్యం కలిగిన భారత శ్రామిక శక్తి కోసం వీసాల సంఖ్యను పెంచేందుకు జర్మనీ నిర్ణయించింది. ఈ సంఖ్యను 20వేల నుంచి 90వేలకు పెంచిందని ప్రధాని మోదీ (%వీసీఎఱ%) తాజాగా వెల్లడించారు. 18వ ఆసియా ఫసిఫిక్ కాన్ఫరెన్స్ ఆఫ్ జర్మన్ బిజినెస్‌లో ప్రధాని మాట్లాడుతూ.. రాబోయే 25ఏళ్లకు వికసిత్ భారత్ కోసం రోడ్‌మ్యాప్ రూపొందించామని ఈ సందర్భంగా తెలిపారు."ఫోకస్ ఆన్ ఇండియా పేరిట జర్మనీ క్యాబినెట్ ఒక పత్రాన్ని విడుదల చేయడం ఆనందంగా ఉంది. నైపుణ్యం కలిగిన భారతీయ ఉద్యోగులకు వీసాల సంఖ్యను 20 వేల నుంచి 90 వేలకు పెంచాలని జర్మనీ నిర్ణయించింది. భారత శ్రామిక శక్తిపై జర్మనీ ఉంచిన విశ్వాసం అద్భుతం. ఈ నిర్ణయం ఆ దేశ వృద్ధికి దోహదం చేస్తుంది. భారత్ తయారీ కేంద్రంగా మారింది. భారత్, జర్మనీ భాగస్వామ్యం కేవలం లావాదేవీలకే పరిమితం కాదు.. రెండూ బలమైన ప్రజాస్వామిక పరివర్తన భాగస్వామ్యాన్ని కలిగి ఉన్నాయి. ప్రపంచం ఉద్రిక్తతలు, సంఘర్షణ, అనిశ్చితితో ఉన్న సమయంలో ఇరు దేశాల వ్యూహాత్మక బంధం బలోపేతమవుతోంది. యుద్ధం సమస్యలను పరిష్కరించలేదు.. శాంతి కోసం సాధ్యమైనంత సహకారం అందించేందుకు భారత్ సిద్ధంగానే ఉంటుంది" ప్రధాని మోదీ అన్నారు.మూడురోజుల పర్యటనలో భాగంగా గురువారం జర్మనీ ఛాన్సలర్ ఒలాఫ్ షోల్జ్ భారత్‌కు వచ్చారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో సమావేశం నిర్వహించుకుంటున్నామని వ్యాఖ్యానించారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆర్థిక వ్యవస్థ అని కొనియాడారు.

## చెక్‌పోస్టుపై ఉగ్రవాదుల దాడి.. నలుగురు భద్రతా సిబ్బంది మృతి

భద్రతా సిబ్బంది మరణించగా, 20 మందికి పైగా గాయపడ్డారని పోలీసులు తెలిపారు. ఈ కాల్పుల్లో గాయపడిన వారిని స్థానిక ఆసుపత్రికి తరలించిన అధికారులు వారికి చికిత్సను అందిస్తున్నారు. దాడి జరిగిన వెంటనే ఇతర దళాలు సంఘటనా స్థలానికి చేరుకున్నాయని, దుండగులను అరెస్టు చేసేందుకు దళాలు భారీ శోధన ఆపరేషన్‌ను ప్రారంభించాయని అధికారి తెలిపారు. దాడికి పాల్పడిన వ్యక్తులు అక్కడి నుంచి పారిపోయాడు. కాగా పాకిస్తాన్ లో నిత్యం ఇలాంటి దాడులు సర్వసాధారణం అయ్యాయి.

## దాచేపల్లిలో డయేరియా పరిస్థితిపై మంత్రి నారాయణ సమీక్ష



ఇతర అధికారులతో మంత్రి మాట్లాడారు. ప్రస్తుతం దాచేపల్లిలో డయేరియా అదుపులోనే ఉందని మంత్రికి కలెక్టర్ చెప్పారు. కొత్తగా ఎలాంటి కేసులు నమోదు కాలేదని వెల్లడించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆరుగురి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని వైద్యాధికారులు తెలిపారు. మరోవైపు స్థానికంగా ఉన్న బోర్లను మూసివేసి నగరపంచాయతీ అధికారులు ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా చేస్తున్నారు.కాగా.. దాచేపల్లిలో నగర పంచాయతీలోని అంజనాపురం కాలనీలో డయేరియా ప్రభావం ఎక్కువగా ఉండటంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. వ్యాధి తీవ్రతో ఇప్పటికే ఇద్దరు మృతువాత పడగా, 16 మంది వాంతులు, విరేచనాలతో బాధపడుతున్న పరిస్థితి. అయితే కలుషిత మంచి నీరు తాగడం వల్లే అతిసారం ప్రబలిందని అధికారులు నిర్ధారించారు. తాగునీటి పైపు లైన్లు మురుగు కాలువలో ఉండటం వల్ల నీరు కలుషితమై ఉండవచ్చని భావిస్తున్నారు. డయేరియాతో డిగ్రీ విద్యార్థి తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు (21), బండారు చిన వీరయ్య(63) మృతి చెందారు. వీరు ఇద్దరు మృతి చెందడంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. డీఎంహెచ్‌వో డాక్టర్ రవి నేతృత్వంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కాలనీలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి డయేరియా లక్షణాలతో బాధపడుతున్న వారిని గుర్తించి చికిత్స అందజేస్తున్నారు. కాలనీలో ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టారు. వైద్య ఆరోగ్య శాఖ డైరెక్టర్ డాక్టర్ శిరి గ్రామాన్ని సందర్శించి వైద్య సేవలను పరిశీలించారు. కలెక్టర్ అరుణ్‌బాబు, ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు కాలనీలో పరిస్థితిని సమీక్షించారు.మరోవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా దాచేపల్లి పరిస్థితిపై ఆరా తీసిన విషయం తెలిసిందే. డయేరియాతో ఇద్దరు చనిపోయిన విషయంపై జిల్లా కలెక్టర్‌తో మాట్లాడిన సీఎం.. డయేరియాకు కలుషిత నీరు కారణమా లేక.. వేరే కారణాలు ఏమన్నా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అలాగే దాచేపల్లిలో పరిస్థితిని ముఖ్యమంత్రికి కలెక్టర్ వివరించారు. బోర్లను మూసి వేసి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలంటూ సీఎం చంద్రబాబు ఆదేశించారు. సీఎం ఆదేశాల మేరకు ఈరోజు స్థానికంగా ఉన్న బోర్లను మూసివేసిన నగరపంచాయతీ అధికారులు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు.

దుర్గమ్మ సేవలో మంత్రి నారాయణ

కాగా.. ఈరోజు ఉదయం మంత్రి నారాయణ విజయవాడ ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. ఈ సంధ్భంగా మంత్రికి ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనానంతరం వేద పండితుల చేత వేద ఆశీర్వచనం పొందారు. అలాగే ఆలయ ఈవో కేఎస్ రామారావు అమ్మవారి లడ్డు ప్రసాదాన్ని , చిత్రపటాన్ని మంత్రి నారాయణకు అందించారు

## ప్రోత్సాహకం భారీగా తగ్గినా... 63 శాతం పెరిగిన సత్య నాదెళ్ల వేతనం!




మైక్రోసాఫ్ట్ షేర్లు 31 శాతానికి పైగా లాభపడ్డాయి. దీంతో మైక్రోసాఫ్ట్ మార్కెట్ వాల్యూ 3 ట్రిలియన్ డాలర్లను దాటింది. ఈ క్రమంలో సత్య నాదెళ్ల స్టాక్ అవార్డులు 39 మిలియన్ డాలర్ల నుంచి 71 మిలియన్ డాలర్లకు పెరిగాయి. సత్య నాదెళ్లకు చెల్లించే వాటిలో అధిక భాగం స్టాక్స్ రూపంలో ఉన్నాయి.అయితే, మైక్రోసాఫ్ట్‌లో అందించిన సేవలకు గాను సత్య నాదెళ్లకు 5.2 మిలియన్ డాలర్ల నగదు ప్రోత్సాహకం అందనున్నట్లు ఫైలింగ్‌లో తెలిపింది. ఆయనకు రావాల్సిన 10.7 మిలియన్ డాలర్ల కంటే ఇది తక్కువ. ప్రోత్సాహకంలో 5.5 మిలియన్ డాలర్ల కోత పడింది. అంటే మన కరెన్సీలో ఇది 46 కోట్లకు పైగా ఉంటుంది. జూన్‌తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో పలు సైబర్ సెక్యూరిటీ ఉల్లంఘనల కారణంగా ప్రోత్సాహకం తగ్గినట్లుగా తెలుస్తోంది.

## అనుమతులు ఉన్న వాటిని హైడ్రా కూల్చివేయదు

మూసీ పరీవాహక ప్రాంతంలోని నిర్వాసితులకు మద్దతుగా బీజేపీ హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద మహా ధర్నా నిర్వహించింది. ఈ క్రమంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి హైడ్రా కూల్చివేతలపై స్పందించారు.తాను మరోసారి స్పష్టంగా చెబుతున్నానని... గతంలో అనుమతులు ఉన్న నిర్మాణాలను హైడ్రా కూల్చివేయదని పునరు ద్ఘాటించారు. హైదరాబాద్‌ను ప్రపంచస్థాయిలో నిలపడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమన్నారు. యుద్ధ ప్రాతిపదికన మెట్రో విస్తరణ చేస్తున్నట్లు చెప్పారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఓఆర్ఆర్‌ను నిర్మించిందని గుర్తు చేశారు. ఇప్పుడు ఆర్ఆర్ఆర్‌ను కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే నిర్మిస్తోందన్నారు.

## జమ్మూ కాశ్మీర్ లో శాంతి భద్రతలను నెలకొల్పడంలో కేంద్రం విఫలం అయింది

రాహుల్ గాంధీ ట్విట్టర్ స్పందించారు. రాహుల్ తన ట్వీట్‌లో సైనిక వాహనంపై జరిగిన పిరికిపంద దాడిలో మన వీర జవాన్లు వీరమరణం పొందారనే వార్త చాలా బాధాకరం. ఈ దాడిలో ఇద్దరు కూలీలు కూడా ప్రాణాలు కోల్పోయారు. అమరవీరులకు నివాళులర్పిస్తున్నాను. మృతుల కుటుంబాలందరికీ నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను" అని రాసుకొచ్చారు.అలాగే జమ్మూకశ్మీర్‌లో శాంతి భద్రతలను నెలకొల్పడంలో కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వ విధానాలు పూర్తిగా విఫలమయ్యాయి. వారు చెబుతున్న దానికి విరుద్ధంగా నిరంతర ఉగ్రవాద కార్యకలాపాలు, మన సైనికులపై దాడులు, పౌరులను లక్ష్యంగా చేసుకున్న హత్యల కారణంగా రాష్ట్రం ప్రమాదపు నీడలో జీవిస్తోందన్నది వాస్తవం అని విమర్శించారు. ఈ ఘటనపై ప్రభుత్వం తక్షణమే జవాబుదారీతనం వహించాలని.. జమ్మూ కాశ్మీర్ లోయలో వీలైనంత త్వరగా శాంతిని పునరుద్ధరించాలని, సైన్యం, రాష్ట్ర పౌరులకు భద్రత కల్పించాలని ఈ సందర్భంగా రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు.

నీది గాని ఆస్తి కోసం ఎవరితో చేతులు కలిపావు తల్లీ నువ్వు?

ఈ సందర్భంగా ఆయన షర్మిలపై విమర్శనాస్త్రాలు సంధించారు. నీది గాని ఆస్తి కోసం, అన్న ప్రేమతో ఇచ్చిన ఆస్తి కోసం ఎవరితో చేతులు కలిపావు తల్లీ నువ్వు? ఎవరిని జైలుకు పంపాలనుకుంటున్నావు తల్లీ నువ్వు? అంటూ ప్రశ్నించారు. "చంద్రబాబునాయుడితో చేతులు కలుపుతావా? రేవంత్ రెడ్డితో చేతులు కలుపుతావా? సునీతమ్మతో చేతులు కలుపుతావా? నువ్వు, సునీతమ్మ, చంద్రబాబు, రేవంత్ రెడ్డి... మీ నలుగురూ కలిసి కుట్ర పన్ని జగన్ ను చిక్కుల్లోకి నెట్టాలనుకున్నారు. మరో 16 నెలలో, మరో రెండు సంవత్సరాలో ఆయనను జైలుకు పంపాలని ప్రయత్నం చేస్తావా? చంద్రబాబు ప్రయత్నం చేస్తే ఓ అర్థముంది, రేవంత్ రెడ్డి ప్రయత్నం చేస్తే ఓ అర్థముంది... నువ్వు తోడబుట్టిన దానివి, రక్తం పంచుకు పుట్టిన దానివి... నీలోనూ రాజశేఖర్ రెడ్డి రక్తమే ఉంది... ఎందుకింత నీచానికి ఒడిగడుతున్నావు నువ్వు? స్పష్టంగా చెబుతున్నా... తల జగన్ మోహన్ రెడ్డిది, కత్తి షర్మిల, చెయ్యి చంద్రబాబుది... చంద్రబాబు చేతిలో ఉన్న కత్తి షర్మిల... నరికితే కిందపడాల్సిన తల జగన్ ది. ఎంత దారుణానికి తెగించావు తల్లీ నువ్వు?" అంటూ రాచమల్లు ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## ఈనెల 29 నుంచి ఉచిత గ్యాస్ బుకింగ్స్ - 48 గంటల్లోపు నగదు జమ



ఈనెల 29 నుంచి ఉచిత గ్యాస్ బుకింగ్స్ ప్రారంభమవుతాయని చెప్పారు. శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి గ్యాస్‌ను బుక్ చేసుకోవచ్చన్నారు. మంత్రి మాట్లాడుతూ %ా%. సిలిండర్ బుక్ చేసుకోగానే ప్రజలకు ప్రభుత్వం నుంచి సమాచారం వెళుతుందన్నారు.24 నుంచి 48 గంటల్లో సిలిండర్‌ను అందిస్తామని ఆయిల్ కంపెనీలు చెప్పాయన్నారు. పట్టణాల్లో అయితే 24 గంటల్లోనే సరఫరా చేస్తామని తెలిపాయన్నారు. సిలిండర్ అందిన క్షణం నుంచి 48 గంటల్లోపు వారి ఖాతాల్లో నగదు జమ అవుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆయిల్ కంపెనీలకు రూ.894 కోట్లు అందిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా ఈ నెల 29న ఆయిల్ కంపెనీలకు చెక్కు అందిస్తున్నామని మంత్రి వివరించారు.ఆంధ్రప్రదేశ్‌లో దీపావళి నుంచి ఉచిత గ్యాస్ పంపిణీ కార్యక్రమం ప్రారంభం కానుంది. ఈ పథకానికి సంబంధించిన వివరాలను పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వివరించారు.ఈనెల 29 నుంచి ఉచిత గ్యాస్ బుకింగ్స్ ప్రారంభమవుతాయని చెప్పారు. ఆ రోజు ఉదయం 10 గంటల నుంచి బుక్ చేసుకోవచ్చన్నారు."సిలిండర్ బుక్ చేసుకోగానే ప్రజలకు ప్రభుత్వం నుంచి సమాచారం వెళ్తుంది. 24 నుంచి 48 గంటల్లో సిలిండర్‌ను అందిస్తామని ఆయిల్ కంపెనీలు చెప్పాయి. పట్టణాల్లో అయితే 24 గంటల్లోనే సరఫరా చేస్తామని తెలిపాయి. సిలిండర్ అందిన క్షణం నుంచి 48 గంటల్లోపు వారి ఖాతాల్లో నగదు జమ అవుతుంది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆయిల్ కంపెనీలకు రూ.894 కోట్లు అందిస్తాం. సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ఈ నెల 29న ఆయిల్ కంపెనీలకు చెక్కు అందిస్తున్నాం' అని మంత్రి వివరించారు

# కామ్రేడ్ స్వర్గీయ గొడ్డేటి దేముడు 9వ వర్ధంతి

### అరకు మాజీ ఎంపీ గొడ్డేటి మాధవి చిరు వ్యాపారులకు గొడుగులు పంపిణీ





**కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి) అక్టోబర్ 25:** దివంగత నేత స్వర్గీయచింతపల్లి మాజీ శాసనసభ్యులు కామ్రేడ్ గొడ్డేటి దేవముడు 9వ వర్ధంతి సందర్భంగా కొయ్యూరుమండలంలో డౌనురు వారపు సంతలో చిరు వ్యాపారస్తులకు అరకు పార్లమెంటు మాజీ సభ్యురాలు గొట్టేటి మాధవి ఆధ్వర్యంలో 200 గొడుగులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎంపీ గొడ్డేటి మాధవి మాట్లాడుతూ తన తండ్రి గొడ్డేటి దేవుడు గిరిజన ప్రాంతమైన చింతపల్లి నియోజకవర్గంలో రెండుసార్లు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించి గిరిజన ప్రధానికానికి ఎనలేని సేవలు అందించి గిరిజన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహోన్నతమైన వ్యక్తి అని అభివర్ణించారు. ఇదే కార్యక్రమాలలో పాల్గొన్న కొయ్యూరు జడ్పిటిసి వార నూకరాజు, ఎంపీటీసీ బిడిజన అప్పారావు మాట్లాడుతూ స్వర్గీయ గొడ్డేటి దేముడు గిరిజన ప్రాంతానికి చేసిన సేవలు చిరస్మరణీయమని గుర్తు చేశారు. గిరిజన ప్రాంత సమస్యల కోసం నిరంతరం పోరాట పందాలో రాజీలేని పోరాటపటిమ చూపిన మహోన్నతమైన వ్యక్తి ధైర్యశాలి గొడ్డేటి దేముడు అని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు తామంతా గిరిజన ప్రాంత అభివృద్ధికి కష్టించి పని చేస్తామని ప్రతిన బూనారు. ఈ కార్యక్రమంలో నేను సైతం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు కుసిరెడ్డి శివప్రసాద్ డౌనురు సర్పంచ్ పొట్టిక భవాని, మర్రిపాలెం సర్పంచ్ వెంకటలక్ష్మి సీనియర్ వైసీపీ పార్టీ నాయకులు పెట్ల గాంధీ నేను సైతం ఫౌండేషన్ డైరెక్టర్ సురేష్ పట్నాయక్ పాల్గొన్నారు

# రావణా పల్లిలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం

### ఎంపీడీవో ఎస్ కె వి ప్రసాద్



**కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి) అక్టోబర్ 25:** అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగంగా రావణా పల్లి గ్రామంలో శ్రమదానం నిర్వహించినట్లు మండల అభివృద్ధి అధికారి ఎస్ కె వి ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి మాట్లాడుతూ ప్రజలందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అన్నారు ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా శ్రమదానం లో పిచ్చి మొక్కలను తొలగించడం కాలువలను శుభ్రం చేయడం వంటి పనులు చేయడం జరిగిందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది హెల్త్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ఆలమూరు ఏజీపీగా లాయర్ బూసి విద్యా ప్రసన్న



**ఆలమూరు అక్టోబర్ 25 (అఖండభూమి):** ఆలమూరు న్యాయస్థానం ఏజీపీగా (అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్) ప్రముఖ లాయర్ బూసి విద్యా ప్రసన్న బాధ్యతలు స్వీకరించనున్నారు. పేదలు, మహిళా పక్షపాతిగా, బడుగు బలహీనవర్గాల ప్రతినిధిగా, వారి సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉన్న బూసి విద్యా ప్రసన్న ఏజీపీగా ఎంపిక అవ్వడం అభినందనీయమని పలువురు ప్రశంసించారు. తాడితులు, పీడితుల పక్షాన నిలబడి వారికి న్యాయం జరిగేటట్లు చూస్తానని ఆమె ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

# ఆంధ్రప్రదేశ్ నర్సుల అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ మద్దిరాల ఇందిరకు ఘనసన్మానం





అల్లూరి జిల్లా అక్టోబర్ 25 (అఖండభూమి): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నర్సుల అసోసియేషన్ ఉమ్మడి విశాఖ జిల్లా ఉప అధ్యక్షురాలుగా మద్దిరాల ఇందిర భారీ మెజారిటీతో ఎన్నికైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆమెకు ప్రభుత్వ టీబి హాస్పిటల్లోని నర్సింగ్ విభాగానికి చెందిన హెడ్ నర్సులు, స్టాఫ్ నర్సులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉప అధ్యక్షురాలు మాట్లాడుతూ నర్సింగ్ ఉద్యోగుల పెండింగ్ సమస్యల పరిష్కారానికి సాయ శక్తుల తన వంతు బాధ్యతగా కృషి చేస్తానని, అన్ని వేళల అందరికీ అందుబాటులో ఉంటానని ఆమె తెలిపారు. అలాగే కింగ్ జార్జ్ హాస్పిటల్ తో పాటు జిల్లాలో ఉన్న అన్ని టీచింగ్ ఆసుపత్రులలో ఉన్న పలు సమస్యల పై ఆయా ఆసుపత్రుల సూపరింటెండెంట్ల తో చర్చించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని నాపై నమ్మకంతో జరిగిన ఎన్నికల్లో భారీ మెజారిటీతో నన్ను నా పేనల్ సభ్యులను గెలిపించిన ప్రతీ ఒక్క సభ్యులకు ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నానని మద్దిరాల ఇందిర తెలిపారు.

# రేవుపోలవరం హైస్కూలులో కోడిగుడ్లు చోరీ





**యస్ రాయవరం అఖండ భూమి న్యూస్ అక్టోబర్ 25:** మండలంలోని మత్స్యకార గ్రామమైన రేవుపోలవరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు అందించవలసిన కోడిగుడ్లు చోరీకి గురవతున్నట్లు స్కూలు కమిటీ చైర్మన్ అర్జిల్లి ఎర్రయ్య తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో వంట చేసే మధ్యాహ్న భోజన కార్మికురాలు క్యాన్ పట్టుకుని వెళుతుండగా అనుమానం వచ్చిందన్నారు. క్యాన్ తెరచి చూడగా సుమారు వంద గుడ్లుపైనే క్యాన్ లో కనిపించగా వెంటనే ప్రధానోపాధ్యాయులు పిళ్ళా శ్రీనువాసరావు దృష్టికి తీసుకువెళ్ళామన్నారు. క్యాన్ తో గుడ్లను స్కూలుకు తీసుకువచ్చే క్రమంలో కొన్ని గుడ్లను రోడ్డుపై పడవేసినట్లు చైర్మన్ తెలిపారు. ఈ విషయమై ప్రధానోపాధ్యాయులు శ్రీనువాసరావును వివరణ కోరగా సదరు కార్మికుల నుండి వ్రాతపూర్వకంగా వివరణ తీసుకుని మండల విద్యాశాఖాధికారికి నివేదిస్తామన్నారు. గతంలో పలుమార్లు వీరిపై ఫిర్యాదులు రాగా హెచ్చరించినప్పటికీ వీరిలో మార్పు రానందున కమిటీ తీర్మానం చేసి మధ్యాహ్న భోజన కార్మికుల మార్పిడి చేపడతామని చైర్మన్ ఎర్రయ్య తెలిపారు.

# విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలిజ్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 25 (అఖండ భూమి):** విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం కామారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా తొలుత రాశీ వనంలో కలెక్టర్ మొక్కను నాటారు. అనంతరం ఎన్.సి.సి. విద్యార్థులచే గాడ్ ఆఫ్ హానర్ స్వీకరించారు. కళాశాల లోని కంప్యూటర్ ల్యాబ్, ఫారెస్ట్రీ ల్యాబ్ లను పరిశీలించి, విద్యార్థులను సంబంధిత సబ్జెక్టు పై పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. కళాశాలలో ఉన్న పనికి రాని స్క్రాప్ ను నిబంధనల మేరకు తొలగించాలని అన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ గదిలో పలు అంశాలపై చర్చించారు. విద్యార్థుల సంఖ్య, హాజరు, బోధన అంశాలపై ప్రిన్సిపాల్ కే.విజయ్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రంగనాథ్ రావు, కామారెడ్డి తహసీల్దార్ జనార్ధన్, లెక్చరర్స్ పాల్గొన్నారు.

# క్లాప్ వాహన డ్రైవర్ల 3 నెలల బకాయి జీతాలు వెంటనే చెల్లించాలి

### సంవత్సర కాలం మినహాయించిన పీఎఫ్, ఈఎస్ఐ సొమ్ము కార్మికుల ఖాతాలకు జమ చేయాలి

### వాహనాలు నిలిపివేసి ఆందోళన బాట పట్టిన క్లాప్ డ్రైవర్లు



**కాకినాడ, అక్టోబర్ 25 (అఖండ భూమి ):** క్లాప్ క్లీన్ ఆంధ్రప్రదేశ్వాహన డ్రైవర్స్ గా పనిచేస్తున్న కార్మికులందరూ శుక్రవారం నుంచి వాహనాలు నిలిపివేసి తమ బకాయి జీతాలు చెల్లించాలని కోరుతూ ఆందోళనకు దిగారు. ఈ ఆందోళన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు కాకినాడ నగర కన్వీనర్ మలక వెంకటరమణ మాట్లాడుతూ కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన 105 క్లాప్ వాహనాలపై 120 మంది కార్మికులు పనిచేస్తూ ఉన్నారు. నిత్యం వీరు నగరంలో ప్రతి ఇంటికి వెళ్లి తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలిస్తూ ఉంటారని వీరికి గత 3 నెలల కాలం నుంచి కాంట్రాక్టర్ వేతనాలు ఇవ్వడం లేదని వేతనాలు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. దాదాపు సంవత్సర కాలం నుంచి పీఎఫ్, ఈఎస్ఐ సొమ్మును కాంట్రాక్టర్ కార్మికుల జీతం నుంచి మినహాయించుకుని సంబంధిత శాఖలకు జమ చేయకుండా సొమ్మును వారి వద్ద పెట్టుకోవడం సరైన పద్ధతి కాదన్నారు. తక్షణమే పిఎఫ్ ఈఎస్ఐ ఖాతాలకు కట్ చేసుకున్న సొమ్మును జమ చేయాలని కోరారు. క్లాప్ వాహన డ్రైవర్ల జీతాల సమస్యపై పలుమార్లు కాకినాడ మున్సిపల్ అధికారులకు విన్నవించుకున్నా ఫలితం శూన్యమన్నారు. అతి తక్కువ వేతనాలకు పని చేస్తున్న క్లాప్ వాహన డ్రైవర్లకు మూడు నెలల నుంచి జీతాలు రాకపోతే కుటుంబాలని ఎలా నెట్టుకు రావాలని ప్రశ్నించారు. కాకినాడ మున్సిపల్ అధికారులు కూడా క్లాప్ వాహన డ్రైవర్లతో పనులు చేయించుకున్నప్పుడు చూపించినంత చొరవ బకాయి జీతాలు ఇప్పించడంలో ఎందుకు చూపించడం లేదో అధికారలే ఒకసారి పునః పరిశీలన చేసుకోవాలన్నారు. వీరి జీతాల సమస్యపై జిల్లా అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు వారు కూడా వెంటనే కలగజేసుకుని సమస్య పరిష్కారానికి కృషి చేస్తారని ఆశిస్తున్నామన్నారు. వేతనాలు గనక వెంటనే రాకపోతే ఈ పోరాటం మరింత ఉధృతం చేయడానికి కార్మికులు సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లాప్ వాహన డ్రైవర్స్ యూనియన్ నాయకులు సంతోష్, ఇస్మాయిల్, శివశంకర్, దుర్గాప్రసాద్, కే రాము, భైరవ స్వామి, శ్రీను, సూరిబాబు, గంగాధర్, దుర్గబాబు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నాయకులకు విమర్శలు తగవు




**పుల్లలచెరువు అక్టోబర్ 25 (అఖండభూమి):** ఆ నాయకుడు పదవ తరగతి ఫెయిల్ ఏమో, పాస్ అయితే చట్టం గురించి తెలుసుండాలిగా : టీడీపీ నాయకులు శనగా నారాయణ రెడ్డి మీ లాంటి అవినీతి నాయకులను పక్కన పెట్టుకున్నందుకే మాజీ మంత్రి సురేష్ అడ్రస్ లేకుండా పోయారు, ఎమ్మెల్యే గారు ఇలాంటి వారిపట్ల దూరంగా ఉంటే మీకే మంచిది. నిన్న వైసీపీ నాయకులు చేసిన వ్యాఖ్యలను పుల్లలచెరువు మండల టీడీపీ నాయకులు శనగా నారాయణ రెడ్డి గారు తీవ్రంగా మండిపడ్డారు. తనపై చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని, వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడటం మంచి పద్ధతి కాదని తెలిపారు. పదవ తరగతి పాస్ కానీ వాళ్లకు చట్టం గురించి తెలియదు అలాగే ఈ వైసీపీ నాయకుడు నాపై అసత్య ఆరోపణలు చేయడం తగదన్నారు నా వ్యాపారాలపై మాట్లాడటమేంటని, తాను చట్టానికి లోబడి వ్యాపారం చేస్తున్నానని అందుకు మీరే వచ్చి చూసుకోవచ్చని తెలిపారు. సంవత్సరాలనికి కోటి రూపాయల వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ట్యాక్స్ కడుతున్నానని, 2 తెలుగుదేశం రాష్ట్రాలకు చెందిన ప్రముఖ కంపేనీలకు తను వ్యాపారం చేస్తున్నానన్నారు. మారుముల ప్రాంతం నుండి వ్యాపారం చేస్తున్నందుకు హర్షించాల్సి పోయి విమర్శించడం మీ వైసీపీ నాయకులకే దక్కుతుందన్నారు. తాను చట్టానికి లోబడే వ్యాపారం చేస్తున్నానని. తన వ్యాపారం అక్రమమైనదని నిరూపించండని సవాల్ చేశారు సూచనలు సలహాలు ఇవ్వండి మంచివయితే తీసుకుంటాము అంతేకాని అవాక్కులు చవాక్కులు పెల్చితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఇటువంటి అవినీతి పరులను వెంటపెట్టుకున్నందుకే మంత్రి సురేష్ అడ్రస్ లేకుండా పక్క నియోజకవర్గానికి వెళ్లిపోయారని ఇలాంటి నాయకులను నమ్మొద్దని ఎమ్మెల్యే చంద్రశేఖర్ కు సూచించారు

# పట్టణాలలలో, పలు గ్రామాలలో అశాంతిని సృష్టిస్తే ఉపేక్షించేది లేదు

### జిల్లా ఎస్పీ దామోదర్



**ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం అక్టోబర్ 25 (అఖండభూమి):** శాంతి భద్రతలకు, శాంతియుత వాతావరణానికి విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన త్రీవ చర్యలు తీసుకుంటాం: ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏ.ఆర్ దామోదర్ ఐ.పీ.ఎస్., అల్లర్లు, గొడవలను ప్రేరేపితం చేసి అశాంతిని సృష్టిస్తే ఉపేక్షించేది లేదు: జిల్లా ఎస్పీ కురిచేడు మండలం, దేకనకొండ గ్రామంలో వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయక విగ్రహం ఊరేగింపు సమయంలో ఇరు వర్గాలకు చెందినవారు మారణాయుధాలతో ఒకరిపై ఒకరు దాడికి పాల్పడి హత్యాయత్నం చేసుకున్నారు. ఈ క్రమంలో కురిచేడు పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదు చేసి వారిని జైలుకు పంపడం జరిగింది. బెయిల్ పై బయకు వచ్చిన వారికి గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సుమారు 51 మందికి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గొడవలకు పాల్పడి జిలాల్లోనే మీ ఊరుకి చెడ్డ పేరు తీసుకోని వచ్చారని తనదైన శైలిలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ కౌన్సిలింగ్లో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గ్రామాలు ప్రశాంతంగా ఉండాలని, ఎవరైనా సరే ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్న అల్లర్లకు పాల్పడిన తీవ్ర చర్యలు ఉంటాయని, గ్రామ బహిష్కరణలు, పీడీ యాక్టులు, తదితర చట్టపరమైన చర్యలతో తమ ఇంటికి, పిల్లలకు, గ్రామాలకు జిల్లాకు దూరంగా జీవించవలసి వస్తుందని, వారిపై రౌడీషీట్ కూడా ఓపెన్ చేయడం జరుగుతుందన్నారు.కేసుల్లో పట్టుబడి పోలీసు రికార్డ్స్ లో పేరు నమోదయ్యి భవిష్యత్తులో ఉద్యోగాలు పొందలేరని, పాస్ పోర్ట్, వీసాల వంటివి రావని, నిరుద్యోగులు తదుపరి ఉద్యోగాలకు అనార్హులుగా అవుతారని, సమాజంలో గౌరవం కోల్పోతారని వారిని త్రీవంగా హెచ్చరించారు. జిల్లాలో ప్రతి ఒక్కరూ ఘర్షణలకు పాల్పడరాదని, గొడవలు, కొట్లాటలు, పరస్పర దాడులకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు.అర్థం లేని ఆవేశాలకు లోనై నేరాలకు పాల్పడి తమ జీవితాలను అంధకారం చేసుకోవద్దని, జిల్లాలో ప్రతి ఒక్కరు పల్లెలు/పట్టణాలలో ఎటువంటి దాడులకు పాల్పడకుండా ప్రశాంత వాతావరణంలో జీవించాలని, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ కౌన్సిలింగ్ లో దర్శి డిఎస్పీ లక్ష్మి నారాయణ, త్రిపురాంతకం సీఐ జి.అస్సన్, కురిచేడు ఎస్సై శివ మరియు సిబ్బంది ఉన్నారు.

# రైతు సమస్యల పరిష్కార వేదికగా రీ సర్వే గ్రామసభ







### తహశీల్దారు రమేష్ బాబు.

**యస్ రాయవరం అఖండ భూమి న్యూస్ అక్టోబర్ 25:** రీ సర్వే గ్రామాలలోని రైతుల సమస్యల పరిష్కార వేదికగా రీ సర్వే గ్రామసభలు ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తహశీల్ధారు జె. రమేష్ బాబు అన్నారు. శుక్రవారం ఉదయం మేజరు పంచాయితీ తిమ్మాపురం పంచాయితీ ఆవరణలో ఏర్పాటు చేసిన రీ సర్వే గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. ఈ సంధర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ 2023 వ సంవత్సరంగా ప్రభుత్వం రీ సర్వే చేపట్టిందన్నారు. వారిచ్చిన తగు మాత్రం సమయంలో రీ సర్వే చేసిన సమయంలో రైతులు అందుబాటులో లేకపోవడం, సరైన పత్రాలు చూపకపోవడం, కుటుంబ సమస్యల కారణం వంటి అంశాల మూలంగా కొన్ని సమస్యలు ఏర్పడ్డాయన్నారు. అటువంటి పొరపాట్లను సరిదిద్ది పరిపూర్ణమైన రికార్డుల తయారీకి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. రైతులు తమ వద్ద నున్న రికార్డులను గ్రామసభ ధరఖాస్తులో పొందుపరచిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. గతంలో జరిగిన రీసర్వేలో గ్రామంలో భూహక్కు పత్రాలు ఎన్నికల కారణంగా ఇవ్వలేకపోయామన్నారు. ప్రభుత్వం భూసర్వే పత్రాలలో మార్పులు చేపట్టినందున వాటిని రాగానే అందిస్తామన్నారు.అంతకు ముందు మండల సర్వేయర్ మూర్తి మాట్లాడుతూ గ్రామసభలో ఏయే సమస్యలు పరిష్కారమవుతాయో రైతులకు వివరించారు. సర్పంచ్ కర్రి సత్యన్నారాయణ మాట్లాడుతూ రీ సర్వే కారణంగా రైతాంగ భూములకు పూర్తి క్లారిటీ వచ్చిందని, రీసర్వే రికార్డులను పంచాయితీ కార్యాలయాలో అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిటిఈ నీరజ, సర్వేయర్ మూర్తి వీఆర్వో నూకరాజు, గ్రామ నాయకులు రైతులు పాల్గొన్నారు.

# ఎల్ ఆర్ ఎస్ సర్వే పక్కాగా వేగవంతంగా నిర్వహించాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 2(అఖండ భూమి):** ఎల్.ఆర్.ఎస్. సర్వే పక్కగా, వేగవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని అడ్లూర్ వార్డ్ నెంబర్ 1 లోని పలు భూముల ఎల్.ఆర్.ఎస్. ప్రక్రియ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎల్.ఆర్.ఎస్.సర్వే ను మార్గదర్శకాలకు అనుగుణంగా, వేగవంతంగా సర్వే నిర్వహించాలని అన్నారు. రెవిన్యూ, మున్సిపల్, నీటి పారుదల శాఖ అధికారులు సంయుక్తంగా భూములను పరిశీలించాలని తెలిపారు. వివరాలను సర్వే యాప్ లో పొందుపర్చాలని తెలిపారు. పకడ్బందీ గా, పక్కాగా సర్వే చేపట్టాలని అన్నారు. ఏ రోజు కారోజూ నివేదికలను అప్ డేట్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రంగనాథ్ రావు, మున్సిపల్ కమీషనర్ సుజాత, తహసీల్దార్ జనార్ధన్, మున్సిపల్, రెవిన్యూ, నీటి పారుదల శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలిజ్





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 25 (అఖండ భూమి):** విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం కామారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా తౌలుత రాశీ వనంలో కలెక్టర్ మొక్కను నాటారు. అనంతరం ఎన్.సి.సి. విద్యార్థులచే గాడ్ ఆఫ్ హానర్ స్వీకరించారు. కళాశాల లోని కంప్యూటర్ ల్యాబ్, ఫారెస్ట్రీ ల్యాబ్ లను పరిశీలించి, విద్యార్థులను సంబంధిత సబ్జెక్టు పై పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. కళాశాలలో ఉన్న పనికి రాని స్క్రాప్ ను నిబంధనల మేరకు తొలగించాలని అన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ గదిలో పలు అంశాలపై చర్చించారు. విద్యార్థుల సంఖ్య, హాజరు, బోధన అంశాలపై ప్రిన్సిపాల్ కే.విజయ్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రంగనాథ్ రావు, కామారెడ్డి తహసీల్దార్ జనార్ధన్, లెక్చరర్స్ పాల్గొన్నారు.

# మీనా ఇడ్లీ సెంటర్లో ఆగని దోపిడీ

**20 కొట్టు రెండు ఇడ్లీలు పట్టు..**

**30 కొట్టు నాలుగు ఇడ్లీలు పట్టు..**




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్: 25 (అఖండ భూమి):** ఆర్మూర్ విజయ పబ్లిక్ స్కూల్ ప్రక్కన ఉన్న మీనా ఇడ్లీ సెంటర్లో కస్టమర్లను నిలువున దోచేస్తున్నారు. అక్రమ సంపాదనే ధ్యేయంగా రెండు ఇడ్లీలకు 20.. నాలుగు ఇడ్లీలకు 30 రూపాయలు తీసుకుంటూ వచ్చిన కస్టమర్ల వద్ద దోపిడీ చేస్తున్నారు. గత నెల 27న. మీనా ఇడ్లీలో అడ్డంగా దోచేస్తున్నారు. 29న. ఇష్టముంటే రండి.. లేకపోతే లేదు అనే వరుస కథనాలు వచ్చిన మీనా ఇడ్లీ సెంటర్ నిర్వాహకుల తీరు మారడం లేదు.అక్రమ సంపాదనే ధ్యేయంగా పెట్టుకున్నారని విమర్శలు వస్తున్నాయి. నాలుగు ఇడ్లీలకు 30 రూపాయలు తీసుకుంటే. రెండు ఇడ్లీలకు 20 రూపాయలు ఎందుకు ఇవ్వాలని. నిరుపేదల వద్ద ముక్కు పిండి 20 రూపాయలు వసూలు చేస్తున్నారని కస్టమర్లు ఆరోపిస్తున్నారు.ఇష్టం ఉన్నవారు 4 తింటారు. ఇష్టం లేనివారు రెండు ఇడ్లీలు తింటే మీనా ఇడ్లీ సెంటర్ నిర్వాహకులకు నష్టమేంటని ప్రశ్నిస్తున్నారు. ఎంతకాలం ఇలా మీనా ఇడ్లీ సెంటర్ వాళ్లు మీనా వేషాలు వేస్తారని కస్టమర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మీనా ఇడ్లీ సెంటర్ నిర్వాహకులు మారుతారో లేదు వేచి చూడాలి.

# విద్యార్థులకు లాంటి వైద్య పరీక్షలు



**జి మాడుగుల అక్టోబర్ 25.అఖండ భూమి:** మండలంలో గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం కంటి వైద్యపరీక్షలు నిర్వహించారు.బాలికల పాఠశాల లో అప్తలిక్ సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ వెంకట రావ్ , జిల్లా అందత్వ నివారణ మేనేజర్ విశ్వేశ్వర నాయుడు ఆధ్వర్యంలో482 మంది విద్యార్థులకు కంటి వైద్యపరీక్షలు నిర్వహించారు. వీరిలో పది మంది విద్యార్థులకు కల్ల జోడు అవసరమని గుర్తించిన వైద్యులు వారికి ఉచితంగా కల్ల జోడ్లు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి శశికాంత్, ఏం పీ హెచ్ ఈ ఓ ప్రకాష్ పాల్గొన్నారు.

# చెత్త బుట్టలు పంపిణీ



**జి మాడుగుల అక్టోబర్ 25. అఖండ భూమి:** గ్రామాల్లో స్వచ్ఛత పాటించాలని అందుకు అనుగుణంగా ఇళ్లలో తడి ,పొడి చెత్త ను వేర్వేరుగా సేకరించేందుకు వీలుగా బట్టలని కార్యదర్శి రామ శంకర్, తెదేపా నాయకులు కళ్యాణం, మత్యరాజు, కొండబాబు లు ఆధ్వర్యంలో శుక్రవారం పంపిణీ చేసారు. స్థానిక పాత రెవిన్యూ కాలనీలో, తీగల మెట్ట గ్రామస్తులకు ఈ చెత్త బుట్టలను పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ చెత్తను ప్రత్యేకంగా సేకరించి నిర్దేశించిన స్థలంలో వేయాలని వారు సూచించారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను

# సందర్శించిన ఎస్.ఐ దేవి



**వేపాడ, అక్టోబర్ 25 (అఖండభూమి):** మండలంలోని సోంపురం జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఎస్.ఐ బొడ్డు దేవి శుక్రవారం సందర్శించారు.పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో 8, 9 తరగతుల విద్యార్థులకు ఆతవ రవిశంకర్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలో నిర్వహించారు.అలాగే విద్యార్థులకు నేటి సమాజంలో జరుగుతున్న ఆకృత్యాలపై అవగాహన కల్పించారు.మత్తు పదార్థాలకు బానిస కాకూడదని తెలిపారు.సెల్ఫోన్లకు బానిస కాకుండా చదువుపై శ్రద్ధ వహించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ముఖ్యంగా ఆడపిల్లలు సమాజంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు జగన్నాథం,సన్యాసిరావు,రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీ పాఠశాలను సందర్శించిన

# మండల విద్యాశాఖ అధికారి



**వేపాడ, అక్టోబర్ 25 (అఖండభూమి):** మండలంలోని జగ్గయ్యపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి పి.బాల భాస్కరరావు శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు.ముందుగా ఆయన పాఠశాల పరిసరాలను,తరగతి గదులను పరిశీలించారు.అనంతరం విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పరిశీలించేందుకు చతుర్విధ ప్రక్రియలు నిర్వహించారు.అనంతరం ఉపాధ్యాయుల హాజరు పట్టిని పరిశీలించారు. మధ్యాహ్నం భోజన పథకంలో మెనూ తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. తరగతి గదిలో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసులు చేస్తున్న త్యాగాలు గురించి

# విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు



**యస్సై పి,చౌడయ్య**

**ఎర్రగొండపాలెం అక్టోబర్ 25 (అఖండభూమి):** పోలీసు అమర వీరుల దినోత్సవం సందర్భంగా ఎర్రగొండపాలెం స్థానిక పలు పాఠశాలలు చైతన్య హైస్కూల్ ,యస్టి హాస్టల్ విధ్యార్ధిని విధ్యార్దులకు పోలీసు చట్టాలపై అవగాహన కల్పిస్తున్నా స్దానిక యస్సై పి,చౌడయ్య

# ఎస్సీ వర్గీకరణ చేయకుండా డీఎస్సీ నియామకాలు సరికాదు

**ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పడిదల రవికుమార్ మాదిగ**



**సూర్యాపేట, అక్టోబర్ 25,(అఖండ బూమి):** ఎస్సీ వర్గీకరణ చేయకుండా డీఎస్సీ నియామకాలు చేయడం సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం సరియైనదికాదని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పడిదల రవికుమార్ మాదిగ అన్నారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం పద్మశాలి భవన్ లో ఏర్పాటుచేసిన ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పడిదల రవికుమార్ మాదిగ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న గారి ఆదేశానుసారం ఈనెల 26 న ఎమ్మెల్యేలకు వినతిపత్రం అందజేయాలని కోరారు. వచ్చే నెల మూడో తారీఖున జరిగే రాష్ట్ర కమిటీ సమావేశానికి మండల జిల్లా రాష్ట్ర ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ముఖ్యఅతిథిగా లిరాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింత బాబు మాదిగ,సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పడిదల రవికుమార్ మాదిగ లు పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగల విజ్ఞప్తి మేరకు ఎస్సి ఏ ,బి ,సీ ,డి వర్గీకరణ అమలుకై సుప్రీంకోర్టు రాష్ట్రాలవారిగా విభజన చేసుకోమని సుప్రీంకోర్టు తీర్పునిచ్చిందని ఈ తీర్పును అనుసరించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని రాష్ట్రాల కంటే ముందుగా తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ఏ ,బి ,సీ ,డి వర్గీకరణ అమలు చేస్తానని నిండు అసెంబ్లీలో చెప్పి మాట మార్చి వర్గీకరణ చేయకుండానే డీఎస్సీ నియామకాలు చేయడం వలన మాదిగ, మాదిగ ఉపకులాలకు తీవ్ర నష్టం జరిగిందని ఇప్పటికైనా కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా వర్గీకరణ ప్రక్రియ వెంటనే అమలు చేయాలని,అంబేద్కర్ సహాయనిధి పథకం ద్వారా 12 లక్షల రూపాయలు దళిత కుటుంబాలందరికి అందించాలని సి .ఎం రేవంత్ రెడ్డి గారికి ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా కమిటీ పక్షాణ విజ్ఞప్తి చేయుచున్నాన్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కనుకు జానయ్యమాదిగ ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మేళ్లచెరువు ముక్కంటి మాదిగ,జిల్లా ప్రధాన కార్యదర్శి కస్తాల సైదులు మాదిగ, హుజూర్నగర్ నియోజకవర్గ పెద్ద పంగ కాటయ్య మాదిగలితదితరులు పాల్గొన్నారు.

# సాలిడ్ వెస్ట్ మేనేజ్ మెంట్ నిర్వహణలో సూర్యాపేట భేష్




**సూర్యాపేట, అక్టోబర్ 25,(అఖండ బూమి):** పురపాలక సంఘము సూర్యాపేట పట్టణంలో సాలిడ్ వెస్ట్ మెంట్ నిర్వహణలో భాగంగా అవలంబిస్తున్న నూతన పారిశుద్ధ్య విధానాన్ని పురపాలక పరిపాలన శాఖా సంచాలకులు ,తెలంగాణ రాష్టం వారి ఆదేశంల మేరకు సూర్యాపేట పట్టణాన్ని శుక్రవారంరోజున ఖమ్మం జిల్లా మధిర ,వైరా,సూర్యాపేట జిల్లా కోదాడ, హుజూర్ నగర్,నేరేడు చర్ల, తిరుమల గిరి మున్సిపల్ కమిషనర్లు, సానిటరీ ఇన్స్పెక్టర్లు,ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్లు, సందర్శించి అభినందించారు ఈసందర్భంగా పట్టణంలోని పుల్లారెడ్డి చెరువు ప్రక్కన గల సీవరేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్ ను సందర్శించి మురికి నీటిని ట్రీట్ మెంట్ చేసే విధానాన్ని అధ్యయనము చేశారు.. అక్కడ వున్న ఇంజనీర్లను ట్రీట్ మెంట్ చేసే విధానాన్నిఅడిగితెలుసుకున్నారు. మరియు బాలెంల డంపింగ్ యార్డ్ ను సందర్శించి డంపింగ్ యార్డ్ లో నిర్వహిస్తున్న సెమి ఆటో మీటర్ సాలిడ్ వెస్ట్ మేనేజ్ మెంట్ ప్లాంట్ ను సందర్శించి మిక్సుడ్ వెస్ట్ చెత్తను సెగ్రిగ్రేషన్ చేయు విధానాన్ని వేరు చేసిన తర్వాత చెత్తను స్టోరేజ్ చేయు విధానాన్ని పరిశీలించారు,అనంతరం జమున నగర్ డంపింగ్ యార్డ్ లో తడి - పొడి చెత్తను వేరుచేసి సేంద్రియ ఎరువు తయారీ విధానాన్ని మరియు వాన పాములు ఉత్పత్తి అయ్యే విధానాన్ని అధ్యయనం చేశారు మరియు ప్లాస్టిక్ వెస్ట్ క్యారీ బ్యాగులను శుద్ధి చేసి గ్రైండింగ్ చెసి ప్లాస్టిక్ షద్దర్ మిషన్ ద్వారా ప్లాస్టిక్ ను ముడి పదార్థంగా చేసి తయారు చేస్తున్న టైల్స్, ఇటుకలు తయారి విధానాన్ని పరిశీలించారు.ప్లాస్టిక్ ముడిపదార్థాన్ని పైపుల తయారీకి అమ్మడం జరుగుతున్నది అని వాటి ద్వారా మున్సిపాల్టీకి ఆదాయం సమకూరుతుంది అని మున్సిపల్ ఛైర్మెన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ కమీషనర్ బి. శ్రీనివాసుతెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా కమీషనర్ చింతావేణు,మధిర కమీషనర్ సంపత్,కోదాడ కమీషనర్ రమాదేవి, హుజూర్ నగర్ కమీషనర్ యాకుబ్ పాషా,తిరుమల గిరి కమీషనర్ బుచ్చిబాబు,నేరేడు చర్ల కమీషనర్ అశోక్ రెడ్డి, మున్సిపల్ డీ. ఇ.సత్యారావు,సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్,హెల్త్ అస్సిటెంట్ సురేష్, ఇంచార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ బూరసతీష్, ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివప్రసాద్ జూనియర్ అస్సిటెంట్ లు ఎండి.గౌసుద్దీన్,ఎస్.ఎస్ .ఆర్ .ప్రసాద్,ఇండ్ల మనోజ్ ,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల రక్తదాన శిబిరానికి మెగా స్పందన

**పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు..**

**రక్తదానం చేసిన 100 మంది దాతలు..**



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్: 25 (అఖండ భూమి)** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా ఆర్మూర్ పట్టణంలోని ఎమ్మార్ గార్డెన్లో పోలీస్ సబ్ డివిజన్ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ సౌజన్యంతో శుక్రవారం ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరానికి మెగా స్పందన వచ్చింది. వందమంది దాతలు రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా ఏసిపి వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ. వారి బాటలో నడుస్తూ వారిని స్మరించుకుంటూ వారం రోజులపాటు వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహిస్తున్నమన్నారు. అన్ని దానాల కంటే రక్తదానం చాలా గొప్పదని రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి రక్తం ఎంతో ఉపయోగపడుతుందని దీనివల్ల నిండు ప్రాణాలు నిలుస్తాయన్నారు..

**సీఐ రవికుమార్ మాట్లాడుతూ..**

సబ్ డివిజన్ ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేయడం చాలా గొప్ప విషయమని. రాష్ట్రంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలల్లో గాయపడిన వారికి రక్తదానం చేసిన వారు నిండు ప్రాణాలను నిలిపిన వారవుతారని అన్నారు. రక్తదాన కార్యక్రమానికి నాయకులు. స్వచ్ఛంద సేవా సంస్థలు. విద్యార్థులు తరలివచ్చి రక్త దానం చేయడం ఆనందంగా ఉందన్నారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

**మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ మున్ను మాట్లాడుతూ..**

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన కొనియాడారు. తను కూడా రక్త దానం చేయడం సంతోషాన్ని కలిగించిందన్నారు. ఈ రక్త దాన కార్యక్రమంలో సబ్ డివిజన్ పరిధిలోని ముగ్గురు సీఐలు. పదిమంది ఎస్సైలు. నాయకులు. స్వచ్ఛంద సేవా సంస్థ వారు. విద్యార్థులు పాల్గొన్నారు.

# 21వ అఖిలభారత పశుగణన కార్యక్రమం



**కాట్రేనికోన అక్టోబర్ 25 (అఖండ భూమి):** దొంతికుర్రు గ్రామం లో స్థానిక నాయకుల సమక్షం 21 వ అఖిల భారత పశుగణన కార్యక్రమం ప్రారంభించబడినది. ఈ కార్యక్రమం ది. 25-10-2024 నుండి ది.28-02-2024 వరకూ జరుపబడును బడును.దేశ వ్యాప్తంగా ప్రతీ గ్రామం లో ఈ పశుగనన జరుపబడును.ప్రతీ ఇంటికీ పశు సంవర్ధక శాఖ నుండి సిబ్బంది వచ్చి,ఇంటి వద్దనే పశుగణన చేయబడును.దేశం లో పశు సంపద వివరములు ,వివిధ పశు జాతుల గణా%శీ%కాల కు, పాలు , మాంసం , గుడ్లు మరియు ఇతర ఉత్పత్తుల వివరముల కొరకు ఈ పశు గణన ఉపయోగపడును.కాబట్టి పాడి రైతులు ,కోళ్ల ఫార్మ్ లు కలిగిన యజమానులు మరియు ఇతర పశు సంపద కలిగిన వారందరూ పశుగణన సమయం లో సహకరించి వాస్తవ లెక్కలు తెలుపగలరని కోరడమైనది.ఈ వివరములు కేవలం పశుగణన కు మాత్రమే ఉపయోగించబడును.

# పలు చోట్ల మరమ్మత్తులకు గురైన కేడీ రోడ్డు

**స్పందించని రోడ్లు భవనాలు శాఖాధికారులు**

**ఇబ్బందులకు గురవుతున్న వాహనాల చోదకులు**





**వేపాడ అక్టోబర్ 25(ఆంధ్రప్రభ):** విజయనగరం - విశాఖ జిల్లాల సరిహద్దులో గల కొత్తవలస - దేవరాపల్లి రోడ్డులో పలు చోట్ల మరమ్మత్తులకు గురికావడంతో వాహనాల చోదకులు నిత్యం ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ రోడ్డులో నిత్యం విశాఖ - దేవరాపల్లిల మధ్య నిరంతరం వందలాది బస్సులు, క్వారీ లారీలు, ఆటోలు, వ్యానులు,ద్విచక్రవాహనాలు రాకపోకలు సాగించే ఈ రోడ్డులో పడిన గోతుల వల్ల కలిగే ఇబ్బందులు వర్ణనాతీతమని జనం లబో దిబో మంటున్నారు. ముఖ్యంగా ఈ రోడ్డులో కృష్ణారాయుడుపేట కాలువ సమీపంలోను, కుమ్మపల్లి, కొరువాడ జంక్షన్ల మధ్యలోనూ, వియ్యంపేట బ్రిడ్జి స్కూలువద్ద, కొత్తరోడ్డు వంతెన వద్ద రోడ్డు పూర్తిగా శిథిలం కావడం, అలాగే అక్కడక్కడ రోడ్డులో పడిన గోతుల వద్ద ద్విచక్ర వాహన చోదకులు, ఆటోలు క్వారీ లారీలు, బస్సుల డ్రైవర్లు అనునిత్యం ఇబ్బందులు ఎదుర్కుంటున్నప్పటికి రోడ్లు భవనాలు శాఖాధికారులు అస్సలు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు రోడ్డులోని గోతులను గుర్తించి వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించిన


# వాటిపై అధికారులు చర్యలు తీసుకోవాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 25 (అఖండ భూమి):** ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించిన అంశాలపై తహసీల్దార్లు సత్వర చర్యలు తీసుకోవాలని, నిర్ణీత గడువులోగా ఆయా పనులు పూర్తిచేసి నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆర్డీఓ లు, తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లు, మండల సర్వేయర్లు, సర్వే ల్యాండ్ రికార్డ్స్, సంబంధిత కలెక్టరేట్ సెక్షన్ పర్యవేక్షకులతో పలు అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ధరణీ, రాష్ట్ర జిల్లా ప్రజావాణి దరఖాస్తులు, అన్ని రకాల ధ్రువీకరణ పత్రాలు, భూ సంబంధ కేసులు, భూ సేకరణ, మానవ హక్కుల కమీషన్, ఎస్సీ కమీషన్, ఎస్టీ కమీషన్ కేసులు వివరాలు, ప్రభుత్వ భూముల ప్రొటెక్షన్, ప్రతేక ఓటరు నమోదు కార్యక్రమం, ఎల్.ఆర్.ఎస్., తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ధరణీ కి సంబంధించిన అంశాలపై ప్రతీ రోజు రెండు మండలాలపై సమీక్షా నిర్వహిస్తామని తెలిపారు. ప్రజావాణి క్రింద వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సత్వర చర్యలు చేపట్టాలని అన్నారు. అవసరమైన భూ సేకరణ చేపట్టాలని అన్నారు. ఏం.ఎల్.సి. కోసం ఓటరు నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని తెలిపారు. ఎల్.ఆర్.ఎస్. సర్వే పనులను సమీక్షించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఆర్డీఓ లు రంగనాథ్ రావు, ప్రభాకర్ , తదితరులు పాల్గొన్నారు.

# నెలల ఏరియర్స్ ఇవ్వాలని ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ధర్నా

**జీవో నెంబర్ (04) 2022 ప్రకారం వేతనాలు ఇవ్వాలని డిమాండ్..**



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్: 25 (అఖండ భూమి):** ఆర్మూర్ పురపాలికలలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఏడు నెలల ఏరియర్స్ ఇచ్చి. జీవో నెంబర్ (04) ప్రకారం 2022 నుండి పెరిగిన 30% వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఏఐటియుసి ఆధ్వర్యంలో శుక్రవారం పురపాలక సంఘం ఎదురుగా ధర్నా చేసి మేనేజర్ హయ్యూం కు డిమాండ్ పత్రాన్ని అందజేశారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు నర్సింగరావు. ఆర్మూర్ మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షుడు బాబురావులు మాట్లాడుతూ 2022 నవంబర్లో ఒక ఏరియర్ మాత్రమే ఇచ్చారని. పెండింగ్లో ఉన్న ఏడు నెలల ఏరియర్స్ వెంటనే ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని. అర్హతను బట్టి ప్రమోషన్లు ఇవ్వాలని. కనీస వేతనం 26.000 చనిపోయిన కార్మికులకు మట్టి ఖర్చు కింద 30.000 ఇవ్వాలన్నారు. ఈఎస్ఐ. పిఎఫ్ సకాలంలో చెల్లించి. ఆరోగ్యకారుడులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలు పురపాలక సంఘం ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఉచిత ఇసుక విధానం తీసుకొచ్చిన సీఎం చంద్రబాబు ఫ్లెక్సీకి పాలాభిషేకం చేసిన మంత్రి టి.జి భరత్





**కర్నూలు ప్రతినిధి అక్టోబర్ 24 (అఖండ భూమి) :** రాష్ట్రంలో ఉచిత ఇసుక విధానం తీసుకొచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో మేలు చేశారని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. నగరంలోని ఆయన కార్యాలయం వద్ద ఉచిత ఇసుక విధానం తీసుకొచ్చిన సీఎం చంద్రబాబు నాయుడుకు ధన్యావాదాలు తెలుపుతూ చంద్రబాబు నాయుడు ఫ్లెక్సీకి మంత్రి టి.జి భరత్ పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ ఇసుక ఉచితంగా అందరికీ అందాలన్నదే తమ ప్రభుత్వ ఉద్దేశమన్నారు. ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రాంతాల నుండి ఇసుకను ఎడ్లబండ్లు, ట్రాక్టర్ల ద్వారా తీసుకెళ్లొచ్చన్నారు. గ్రూపులుగా ఏర్పడి ఇసుకతో వ్యాపారం చేయాలని చూస్తే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. ప్రభుత్వం తీసుకొచ్చిన ఇసుక విధానాల వల్ల ఇసుక రేట్లు భారీగా తగ్గిపోతాయన్నారు. దీనివల్ల భవన నిర్మాణ రంగానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. నిర్మాణాలు పెరిగి కార్మికులకు పని దొరుకుతుందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు తీసుకునే విధానాలు రాష్ట్ర ప్రజలకు ఎంతో మేలు చేకూరుస్తాయని మంత్రి టి.జి భరత్ అన్నారు.

## ఉపాధ్యాయులు తమ విధి పాటించాలి.. ఎంఇవో సుందరరావు



**అల్లూరి జిల్లా. డుంబ్రిగుడ. అక్టోబర్ 25. (అఖండ భూమి ):** ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఉపాధ్యాయులందరు తమ విధి నిర్వహణ పాటించాలని మండల విద్యాశాఖ అధికారి ఎస్. సుందరరావు అన్నారు. గురువారం స్థానిక గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలలో కించుమండ, గుంటసీమ, డుంబ్రిగుడ స్కూల్ కాంప్లెక్సు సంబంధించిన ప్రధానోపాధ్యాయులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపార్ కు సంబందించిన అన్ని వివరాలు తెలియజేసారు. అదే విధంగా ఉపాధ్యాయులు పెండింగ్లో ఉన్న అన్ని వివరాలు తక్షణమే ఆన్లైన్ చేయాలని, ఎవరైనా సకాలంలో స్పందించపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదే విధంగా మధ్యాహ్న భోజననంకు సంబందించిన రిపోర్ట్స్ సకాలంలో అందించాలని సూచించారు. పాఠశాలకు సంబందించిన విషయాలు తప్పనిసరిగా చేయాలని, అలసత్యం చేయరాదని, పెండింగ్లో ఉన్న ఎస్ఎ 1, ఎస్ఎ 2మార్కులు వెంటనే అప్లోడ్ చేయాలని ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకొని వస్తే పరిష్కారం చేస్తామని ఎంఇవో తెలిపారు.ఈ సమావేశంలో మండల కో -ఆర్డినేటర్ నారాయణ, సీఆర్పిలు నాగేంద్ర, బాలు, కాంతారావు, కిరణ్, పాల్గొన్నారు.

## బాలిక అదృశ్యంపై కేసు నమోదు



ఆలమూరు అక్టోబర్ 25 (అఖండభూమి): పాఠశాలకు వెళ్లిన ఓ బాలిక అదృశ్యమైన సంఘటన ఆలమూరు మండలంలోని చెముడులంక గ్రామంలో చోటు చేసుకున్నట్లు స్థానిక ఎస్సై ఎం.అశోక్ తెలిపారు. గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న కొంచాడ హాసిని(16) రోజులాగే శుక్రవారం ఉదయం ఇంటి నుండి పాఠశాలకు వెళ్లి కనిపించకుండా పోయింది. కూతురి ఆచూకీ లభ్యం కాకపోవడంతో తండ్రి కొంచాడ రాజు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మిస్సింగ్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## అల్పపిడన ప్రభావం వల్ల నష్టపోయిన పంటలకు నష్టపరిహారం అందించాలి

**సిపిఐ (యం యల్ ) లిబరేషన్ పార్టీ జిల్లా నాయకుడు గాలి రవిరాజ్ డిమాండ్**



**నంద్యాల ప్రతినిధి అక్టోబర్ 24 (అఖండ భూమి) :** నంద్యాల జిల్లాలో అల్పపీడన ప్రభావం వలన నష్టపోయిన పంటలను అంచనా వేసి నష్టపరిహారం అందించాలని సిపిఐ (యం యల్ ) లిబరేషన్ పార్టీ జిల్లా నాయకుడు గాలి రవిరాజ్ డిమాండ్ చేశారు అనంతరం ఆళ్లగడ్డ పట్టణంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో అల్పపీడన ప్రభావం వలన వర్షాలు కురిసి జిల్లాలో రైతులు నష్టపోయారని అందువలన అధికారులు జిల్లా వ్యాప్తంగా నష్టపోయిన పంటలను అంచనా వేసి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు జిల్లాలో అసలు వ్యవసాయ అధికారులు పనిచేస్తున్నారా అకాల వర్షాలు అల్పపిడన లతో రైతులు నష్టాలతో అల్లాడుతుంటే ఒక్క అధికారి గాని నాయకుడు గాని రైతు లను పరామంచిన పాపన లేదన్నారు రాష్ట్రం లో రైతు భరోసా ఎంతమంది అకౌంట్ లలో జమ చేశారో రాష్ట్ర ప్రభుత్వం చెప్పగలుగుతుందా అని వారు సూటిగా ప్రశ్నించారు మాది ప్రజల ప్రభుత్వం అని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఎన్ని అమలు చేశారో ప్రజలకు చెప్పాలాన్నారు కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చన తరువాత రెడ్ బుక్ పేరుతో పగలుభాలు పలుకుతూ ప్రజా సమస్యలను గాలికి వదిలి వేషారన్నారు భక్తి పారావశంలో మన పవన్ కళ్యాణ్ రాష్టంలో మహిళలపైన చిన్న పిల్లల పైన అత్యాచారాలు అఘాత్యాలు జరుగుతున్న వేదాలు వలీస్తున్నారు గాని సమస్యల పట్లనైనా కనీసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా మాట్లాడకపోవడం చాలా విడురంగా ఉందన్నారు ఇకానైనా పాలకులు పగలుభాలు పక్కన పెట్టి ప్రజా సమస్యల పట్ల దృష్టి సారించి పాలన కొనసాగించాలని వారు హితువు పలికారు.

## ఎమ్మెల్సీ ఓటరు నమోదు సలహా కేంద్రం ప్రారంభం

**మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరి యానెట్ సౌపాటి**



**పిట్టలవానిపాలెం అక్టోబర్ 25 (అఖండ భూమి) :** పిట్టలవానిపాలెం మండల కేంద్రంలో ఉమ్మడి గుంటూరు కృష్ణ జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు మరియు సలహా కేంద్రాన్ని ఈరోజు మండల నాయకులు ప్రారంభించారు అని మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరి యానెట్ సౌపాటి తెలిపారు ఆమె మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ నియోజకవర్గంలో యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించి అన్ని రంగాలలో యువతకు ప్రాధాన్యత కల్పించాలని ఉద్దేశంతో ఉన్నారు అని శాసనసభ్యులు కి కృతజ్ఞతలు తెలుపుతూ ఈరోజు ఇక్కడ ఓటు నమోదు మరియు సలహా కేంద్రాన్ని ఏర్పాటు చేసామన్నారు ఓటు మన హక్కు!ఓటు వేయడం మన బాధ్యత!లి రానున్న ఉమ్మడి గుంటూరు కృష్ణాజిల్లాల పట్టబద్ధుల ఎమ్మెల్సీ ఎన్నికలలో 2021 నవంబర్ ఒకటో తేదీ కి ముందుగా డిగ్రీ పూర్తి చేసిన పట్టభద్రులు అందరూ తమ ఓటును నమోదు చేసుకోవాలని, అందుకు సంబంధించిన ఫారం 18 ఈ సలహా కేంద్రం వద్ద అందుబాటులో ఉంచినాము. ఈ ఫారం ని పూర్తి చేసి జతపరచవలసిన డాక్యుమెంట్స్ ను జతపరిచి ఇక్కడే సమర్పించవచ్చును. ఈ అవకాశాన్ని పట్టబద్ధులందరూ ఉపయోగించుకొని తమ ఓటును నమోదు చేసుకోవాల్సిందిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ శ్రేణులు అందరూ పాల్గొని డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకునే విధంగా కృషి చేయాలని మరి ముఖ్యంగా రేపటి నుంచి ప్రారంభమయ్యే మన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రికార్డు స్థాయిలో నమోదు చేసుకునే విధంగా మనమందరము కలసి పనిచేద్దామని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పట్టభద్రులు తదితరులు పాల్గొన్నారు

## వెన్నెల ఆత్మహత్యపై న్యాయమైన విచారణ జరపాలి, షిరిడిసాయి విద్యానికేతన్ పాఠశాల గుర్తింపు రద్దు చెయ్యాలి

**ఏఐఎస్ఎఫ్ డిమాండ్.**



**ఆలమూరు అక్టోబర్ 25 (అఖండభూమి):** మండలంలోని చెముడులంక షిరిడిసాయి విద్యానికేతన్ స్కూల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని చెక్కపల్లి వెన్నెల(15) ఆత్మహత్య ఘటనపై న్యాయపరంగా విచారణ జరపాలని ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాలు శుక్రవారం పాఠశాల ఆవరణము నందు ధర్నా నిర్వహించి నిరసనలు తెలియజేశారు. ఈ మేరకు ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ రవికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సెలవు రోజులలో పాఠశాల నడుపుతున్నారని జిల్లా ఉన్నతాధికారులకు బాలిక ఫిర్యాదు చేయడంతో పాఠశాల యాజమాన్యం వేధించిన కారణంగా విద్యార్థి వెన్నెల ఆత్మహత్య చేసుకుందని విద్యార్థిని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారన్నారు. విద్యాశాఖ అధికారులు పట్టించుకోకుండా యాజమాన్యంతో కుమ్మక్కై మౌనం పాటిస్తున్నారన్నారు. దీనిపై న్యాయమైన సమగ్ర విచారణ జరిపించి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్న చెముడులంక షిరిడిసాయి విద్యానికేతన్ పాఠశాల గుర్తింపు రద్దు చేయాలన్నారు. అలాగే ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జిల్లాలో అన్ని విద్యాసంస్థలకి కనువిప్పు కలిగేలా ప్రభుత్వం చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సమైక్యగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ వెంకట్,కొత్తపేట నియోజకవర్గ అధ్యక్ష,కార్యదర్శి సురేష్ సందీప్,కమిటీ నాయకులు శ్రీరామచంద్ర,కుమార్,శ్యామ్,మండపేట నియోజకవర్గ కన్వీనర్ భాను కార్తిక్,అమలాపురం నియోజకవర్గ కన్వీనర్ సతీష్,పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు బీమా పథకాలపై అవగాహన కలిగి ఉండాలి

**డిజిటల్ చెల్లింపు వ్యవస్థల గురించి, నగదు రహిత లావాదేవీల గురించి అందరూ తెలుసుకోవాలి మరియు ఆచరించాలి... యూనియన్ బ్యాంక్ మేనేజర్ డి సురేష్.....**



**కాజులూరు, అక్టోబర్ 25 (అఖండభూమి):** డిజిటల్ చెల్లింపు వ్యవస్థల గురించి, నగదు రహిత లావాదేవీల గురించి అందరూ తెలుసుకోవాలి మరియు ఆచరించాలి అని కాజులూరు యూనియన్ బ్యాంక్ మేనేజర్ డి సురేష్ అన్నారు. మండలంలోని కాజులూరు గ్రామంలో వెలుగు కార్యాలయం నందు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు యూనియన్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సురక్ష కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్ డి సురేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్క వ్యక్తికి కూడా బ్యాంకింగ్ సేవల పట్ల పూర్తిగా అవగాహన కలిగి ఉండాలి అని అదేవిధంగా నగదు రైతు లావాదేవీలు వినియోగించేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్త పట్ల కూడా అవగాహన కలిగి ఉండాలని మరి ముఖ్యంగా జీవితంలో అనుకొని సంఘటనలు జరిగినప్పుడు కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా వారికి ఆర్థిక భరోసా కల్పించేందుకు బ్యాంకు ద్వారా అందించే ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన ఇన్సూరెన్స్ పథకాలు ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని వీటి వలన కుటుంబానికి రెండు లక్షల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా బ్యాంకింగ్ ఫోల్డర్లో చేర్చబడాలి, ఆర్థిక అక్షరాస్యత కలిగి ఉండాలని , బ్యాంకు ఉత్పత్తులను ఉపయోగించాలని మరియు బ్యాంకింగ్ సేవలను తెలివిగా ఉపయోగించాలని, ముఖ్యంగా సైబర్ క్రైమ్ పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి విజయ్ రాంబాబు, పంచాయతీ కార్యదర్శి ఈశ్వరి, జిల్లా బీసీ పాయింట్ అధికారి తిలక్, వెలుగు సిసి జ్యోతి, సి ఎఫ్ ఎల్ వై శ్రావణి, టి విజయ్ కుమార్, కే సి ధర్మాజీ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం పైనే నాయకులు మనసుజి ప్రజా సమస్యలు గాలికిజి








**నిమ్మకు నీరెత్తినట్లు వ్యహరిస్తున్న సదరు శాఖ ముడుపులు మత్తె దీనికి కారణమా??అంటున్న ప్రజలు. బెల్ట్ మద్యం తోనే పల్లెలు**

బాపట్ల క్రైమ్ బ్యూరో అక్టోబర్ 25 (అఖండ భూమి) : మద్యం బెల్ట్ షాపులు పైనే నాయకులు మనసు పెడుతూ ప్రజా సమస్యలు గాలికి వదిలేసి చోద్యం చూస్తున్నారు అని పలు గ్రామాల్లోని మహిళా తల్లులు కన్నెర్ర చేస్తున్నారు నాయకత్వం ఉందా!కుల బలం ఉందా!అయితే నువ్వు ఒక మద్యం బెల్ట్ తీసుకో....ఇదే పిట్టలవాని పాలెం మండలంలో జరుగుతున్న రాజకీయ హెూరు ప్రజలకు పోరు అయ్యింది పిట్టలవాని పాలెం మండలంలో కూడా వెంకన్న పాలనలో మద్యం ప్రవాహం ఏరులై పారుతుంది అంటే అతిశయోక్తి కాదు. ఇక్కడ ఈ మండలం ఇటు రాజకీయంగా, ఆర్థికంగా, ఆధ్యాత్మికంగా ఎంతో ప్రఖ్యాత ఉన్న పరిస్థితి. కానీ కూటమి పాలన సాగిన నాటి నుండి మండలం వెంకటేసుని కబంధ హస్తాలలో చిక్కుకొని ఉక్కిరి బిక్కిరి అవుతుంది.దీనికి తోడు మారిన మద్యం పాలసీ ఆ వెంకన్నకు వరం గా మారింది. మద్యం దుకాణాలు ఎవరికి వచ్చిన అక్కడ మాత్రం ఆయన హవా సాగుతుంది అంటే ఇట్టే అర్థం అవుతుంది ఆ వెంకటేసుని బలం. ఈ క్రమంలో తన రాజకీయ భవిష్యత్ కోసం గ్రామం నుండి మండల ఛత్రాది పత్యం కోసం మద్యం దుకాణం ఒక అస్త్రంగా మారింది. ఈ క్రమంలోనే తన అనుచరులకు ఇష్టం వచ్చినట్లు బెల్ట్ మద్యం ఇచ్చినట్లు మండలంలో పలువురు కోడై కూస్తున్నారు పిట్టలవాని పాలెం మండలంలో మంచి నీరు దొరకని ఊరు ఉంటుంది గాని మద్యం దొరకని ఊరు లేదు అంటే అతిశయోక్తి లేదు. ఎందుకంటే నీటి కంటే మద్యమే ఈ మండలంలో అధికంగా అన్ని రకాలుగా దొరుకుతుంది. ఇది ఇలా ఉంటే మేజర్ పంచాయితీ అయిన చందోలు గ్రమంలో కాయ కష్టం చేసుకుని బ్రతికే వారికి వచ్చిన ఆదాయం పూర్తిగా మద్యం బెల్ట్ వారే తీసుకోవటం తో కొన్ని కుటుంబాలు రోడ్డు న పడే పరిస్థితి కూడా లేకపోలేదు. దీని మొత్తంకి ప్రధాన కారణం అధికారుల అలసత్వం. ఎందుకంటే ఈ విధంగా కథనాలు అనేక పత్రికల్లో వస్తున్న సదరు శాఖ వారు మాత్రం అవునా అనే విధంగానేఉండటం వారి కి ఇక్కడి నుండి సదరు దుకాణ దారులు అందించేముడుపులే కారణం అని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా మండల సదరు శాఖ అధికారుకు మొద్దు నిద్ర మేల్కొని గ్రామాలలో బెల్ట్ దుకాణాలు లేకుండా చేసి మహిళల కళ్ళలో ఆనందం చూడాలి అని కోరుతున్నారు. ఇదే జరిగితే ఇప్పటి ప్రభుత్వం పై నమ్మకం పెరిగి రాబోవు స్థానిక సంస్థల్లో విజయం పరంపర కొనసాగుతుంది అని విశ్లేషకులు భావిస్తున్నారు. లేకుంటే వీరికి ప్రజలే బుద్ధి చెప్పి ప్రతి పక్షానికి విజయం అందించటం తప్పని సరి అనేది మండల ప్రజల భావన. చూడాలి నీతిగా నిజాయితి గా పనిచేస్తున్న పాత్రికేయుల ని బెదిరించే నాయకులు విజయం సాధిస్తారో లేక ప్రజల పక్షాన నిలబడి ప్రజల సమస్యలు తమ సమస్యలుగా భావించి బెదిరింపులకి లొంగని పాత్రికేయుల కలం నెగ్గుతారు వేచి చూడాల్సిందే మరి ,?

## సైబర్ నేరాలు పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి



**శంఖవరం :(అఖండభూమి)** విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నవరం ఎస్సై హరి బాబు తెలిపారు. స్థానిక శ్రీ సత్యదేవ జూనియర్ కళాశాల నందు ఈవ్ టీజింగ్, సైబర్ క్రైమ్స్ ,మారక ద్రవ్యాలు, యాంటీ ర్యాగింగ్ వలన కలిగే నష్టాలపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో అన్నవరం ఎస్సై హరి బాబు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, బాధ్యతాయుతమైన పౌరులుగా విద్యార్థులను తీర్చవలసిన బాధ్యత ఉపాధ్యాయుల పైన ఉందని, ఈవ్ టీజింగ్ ర్యాగింగ్ అని ఎవరైనా తోటి విద్యార్థులు ర్యాగింగ్ కు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని భవిష్యత్తు కోల్పోతారని తెలియజేశారు. సమస్యలు ఎదురైనప్పుడు యువత ధైర్యంతో ఎదురుకోవాలి తప్ప ఆత్మహత్య అనేది సమస్యకు పరిష్కారం కాదని వివరించారు, మాదక ద్రవ్యాల బారిన పడి విద్యార్థులు జీవితాలను నాశనం చేసుకోవద్దని విద్యార్థులకు తెలియజేశారు. అతిగా సెల్ఫోన్ వినియోగం,సామాజిక మాధ్యమాలయిన ఫేస్బుక్,వాట్సప్,ఇన్స్టాగ్రామ్ వంటి వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలని సోషల్ మీడియా పై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. , సైబర్ నేరాలను అదుపు చేయాలంటే ఒక పోలీస్ వ్యవస్థతోనే సాధ్యం కాదని ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు కిలోలు గంజాయి పట్టివేత ముగ్గురు అరెస్టు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం అక్టోబర్ 25 అఖండ భూమి:** గంజాయి తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలిస్తున్నట్లు నాతవరం ఎస్సై సిహెచ్ భీమరాజు తెలిపారు శుక్రవారం ఉదయం తాండవ జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా నర్సీపట్నం తుని వైపు వెళుతున్న ఆర్టిసి బస్సు నుండి ముగ్గురు వ్యక్తులు అనుమానంగా దిగి వెళుతుండగా వారిని అదుపులోకి తీసుకొని చూడగా వారి బ్యాగుల్లో నాలుగు కేజీలు గంజాయి ప్యాకెట్లు ఉన్నట్లు గుర్తించామన్నారు వారి వద్ద నుండి గంజాయి తో పాటు మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు కృష్ణాజిల్లా ఇల్లందు గ్రామానికి చెందిన రాజు విజయవాడ రూరల్ కు చెందిన పట్టెం సురేష్ భద్రాద్రి కొత్తగూడెం బానోతు వీరన్న లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్టు చెప్పారు.

# 17వేల విలువగల తంగేడు దుంగలు స్వాధీనం

## అటవీ శాఖ రేంజ్ అధికారిని శివరంజని



**కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి) అక్టోబర్ 25:** అక్రమంగా తరలించేందుకు మండలంలో దొడ్డవరం గ్రామ శివారులో అక్రమంగా నిలువ ఉంచిన 74 తంగేడు దుంగలను స్వాధీనం చేసుకున్నామని పెదవలస అటవీశాఖ రేంజ్ అధికారి శివరంజని శుక్రవారం తెలిపారు ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో రేంజ్ అధికారి శివరంజని మాట్లాడుతూ తమ సిబ్బందితో కలిసి సాధారణ తనిఖీలు నిర్వహిస్తుండగా అక్రమంగా నిలువ ఉంచిన సుమారు 17వేల విలువచేసే తంగేడు దుంగలు పట్టుబడ్డాయని తెలిపారు. వీటిని స్వాధీనం చేసుకొని కాకరపాడు అటవీ కడప డిపోకు తరలించమన్నారు ఈ సంఘటనపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు ఆమె తెలిపారు

# తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

## త్రిపురాంతకం మండలం ధుపాడు గ్రామం



**ఎర్రగొండపాలెం అక్టోబర్ 25 (అఖండభూమి):** సర్పంచ్ ఎనిబేర అనూష శనివారం సాయంత్రం నుండే తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు ప్రక్రియ శుక్రవారం సాయంత్రం మొదలైంది.దూపాడు గ్రామ సర్పంచ్ అనూష నమోదు చేసుకోవడం జరిగింది.తెలుగుదేశం పార్టీ,నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సభ్యత్వం నమోదు చేసుకోవాలని విన్నపం.

# ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించలేని స్థితిలో యానం ప్రజా పనులశాఖ అధికారులు ఎన్నో ఫిర్యాదులు చేసినాసరే స్పందించకుండా నిద్రపోతున్న పరిపాలన యంత్రాంగం



**యానం అక్టోబరు 25 (అఖండ భూమి):** యానం నియోజకవర్గ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు సరఫరా చేయలేని పరిస్థితిలో యానాం ప్రజానులశాఖ అధికారులు. ఈఅధికారులు ప్రజలకు అందించే త్రాగునీరు సరఫరాలో మురుగు- నీరు కలిసి వస్తోంది కొద్దిరోజులుగా యానాం జిక్రియానగర్ లో కుళాయిల్లో వచ్చే త్రాగునీరు రంగుమారి దుర్వాసనతో నీరు సరఫరా అవుతుందని పచ్చగా రంగు మారిన నీటినే అధికారులు సరఫరా చేయడంతో ఆ-ప్రాంత ప్రజలు గగ్గోలు పెడుతూ కలుషిత నీటిని తాగేందుకు ప్రజలు భయపడుతున్నారు కలుషితనీరు తాగడం వలన అనారోగ్యం బారిన పడుతున్నారని యానాం నియోజకవర్గంలో చాలామంది ప్రజలు ఈ కలుషితమైన తాగునీరు త్రాగుతూ చాలామంది ప్రజలు క్యాన్సర్ రోగంతో ఉన్నారని ఊహాగానాలు ఉన్నాయని ప్రజల ఆరోగ్యాల పట్ల- సమస్యల పట్ల ఏ-మాత్రం అధికారులకు శ్రద్ధలేదని పై-స్థాయి అధికారుల నుండి కింద-స్థాయి అధికారుల వరకు ఒకే విధానంలో పనిచేస్తున్నారని జిక్రియానగర్ ప్రజలు ఆవేదన వ్యక్తం చేసారు.యానం నియోజకవర్గంలో అనేక ప్రాంతాలలో కలుషిత మౌతున్న త్రాగునీటిపై ప్రజలు అనేకమార్లు ప్రజాపనులశాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా కనీసం దానిని నివారించే దిశగా చర్యలు కూడా తీసుకోలేని స్థితిలో ఈఅధికారులు ఉన్నారని యానంలో పాలనాయంత్రాంగం ఉన్నదా?? నిదరపోతున్నదా?? అనే అనుమానం లేకపోలేదని యానాంలో ఉన్న ప్రభుత్వ అధికారులు ప్రజాసమస్యలపై స్పందించకుండా ఏ.సీ రూములకే పరిమితమౌతూ ఉన్నారని ప్రజలపట్ల ఏ-మాత్రం చిత్తశుద్ధి లేని అధికారులను శిక్షించే విధంగా జీవోలు తీసుకురావాలని ఆవేదన వ్యక్తం చేశారు.

# విద్యార్థులను ప్రశ్నిస్తున్న ఎంఇవో



**అల్లూరి జిల్లా. దుంబ్రిగుడ. అక్టోబర్ 25. (అఖండ భూమి ):** విద్యార్థులకు అందుతున్న బోధనపై మండల విద్యాశాఖ అధికారి ఎస్. సుందరరావు విద్యార్థులను ప్రశ్నించారు. పిల్లలకు ఉపాధ్యాయులు సులువు పద్ధతి పై బోధించాలని ఆయన సూచించారు. వర్క్ బుక్స్ పరిశీలించారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం చేయాలని, విద్యార్థులకు ఆధార్ సమస్యలు ఉంటే తెలియజేయాలని ఉపాధ్యాయులకు తెలిపారు.

# వైద్య ఆరోగ్య సేవలపై టాస్క్ ఫోర్స్ బృందం ఆరా



**గొలుగొండ అనకాపల్లి జిల్లా అక్టోబర్ 25 (అఖండ భూమి):** అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం ప్రాధమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో సి.హెచ్ నాగపురం సబ్ సెంటర్ లో ప్రజలకు అందుతున్న సేవల పై అనకాపల్లి జిల్లా టాస్క్ ఫోర్స్ బృంద%శీ% సమీక్షా నిర్వహించడం జరిగినది గర్భిణీలకు, కౌమరా బాలికలకు రక్త పరీక్షలు నిర్వహించడమైనది. హెచ్ ఎం ఐ ఎస్ రిపోర్ట్స్ పై జిల్లా గణ%శీ%కాధికారి ఎ . రామచంద్ర రావు అవగాహన కల్పించడమైంది. సీజనల్ వ్యాధులు ప్రభాలకుండా, అప్రమత్తముగా ఉండాలని, డయోరియా లాంటివి ప్రభలకుండా ఓవర్ హెడ్ ట్యాంక్ లను తరచూ శుభ్రం చేయాలనీ, క్లోరినేషన్ ప్రక్రియ నిరంతరం చేపట్టలని ఆదేశించేరు. ఈ కార్యక్రమం లో డీపీవో జగదీష్. ఆర్ సి హెచ్ రికార్డ్స్ పరిశీలించి తగు సూచనలు ఇవ్వడమైనది. డేటా మేనేజర్ జనార్దన్ ఐ డీ స్ స్పీ ప్రోగ్రాం నకు సంబందించిన పి , ల్ , స్ ఫార్మ్స్ గూర్చి వివరించడం అయినది. ఈ కార్యక్రమం లో పీహెచ్సి వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్, పీహెచ్ఎన్ శ్రీమతి ల్ . సావిత్రి ఎం పి హెచ్ ఇ ఓ బీవీ సత్యనారాయణ రావు , హెచ్ వి న్ వరలక్ష్మి, ఎం ఎల్ హెచ్ పి ఎస్ ఏఎన్ఎం లు . అశాలు పాల్గున్నారు.

# దళితులకు దీపావళి కానుకగా దుస్తులకు వారి అకౌంట్లో 1000 రూపాయలు జమ శాసనసభ్యులు గొల్లపల్లి



**యానం అక్టోబరు 25 (అఖండ భూమి):** దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని యానం నియోజకవర్గ పరిధిలో ఎస్సీ-ఎస్టీలకు దుస్తుల కొనుగోలుకు సంబంధించి ఆది-ద్రావిడ శాఖ ద్వారా మంజూరైన రూ.1000 డి.బి.టి ద్వారా లబ్దిదారుల అకౌంట్లకు జమచేయనున్నట్లు శాసనసభ్యులు గొల్లపల్లి శ్రీనివాస అశోక్ తెలిపారు.శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ- ఎస్టీలలో 18 ఏళ్లు నిండిన వారికి ఎరుపు, పసుపు రంగు రేషన్ కార్డుదారులకు దోవతి- చీరలకు ఈ మొత్తాన్ని ఇస్తున్నట్లు తెలిపారు.యానాం నియోజకవర్గంలో 2,041 రేషన్ కార్డుల లకు గాను మహిళ- పురుషులు కలిపి 5,501 మంది ఉన్నారని వీరందరికి 1000 రూపాయలు చొప్పున 12 లక్షల 76వేల12 వేలు లబ్దిదారుల అకౌంట్లకు బదిలీ చేయనున్నట్లు గొల్లపల్లి శ్రీనివాస అశోక్ తెలిపారు.

# ఏ ఎల్ పురం లో పూడికతీత పారిశుద్ధ్య పనులు





**గొలుగొండ అనకాపల్లి జిల్లా అక్టోబర్ 25 (అఖండ భూమి):** అనకాపల్లి జిల్లా, గొలుగొండ మండలం, ఏ. యల్. పురం మేజర్ పంచాయతీలో గ్రామ సర్పంచ్ శ్రీమతి లోచల సుజాత, పంచాయతీ కార్యదర్శి కె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కాలవులలో పూడికతీత. పారిశుధ్యం. పనులను ప్రారంబించడం జరిగింది.అలాగే ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామములో ఎక్కడెక్కడైతే కాలవులలో పూడికపోయిన చెత్తను మరియు చెత్త కుప్పలను గుర్తించి వాటిని తొలగించే కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలియపరిచారు. పారిశుధ్య పనులు ముమనంగా చేపట్టడంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు

# అఖిల భారత పశుగణన కార్యక్రమం

## ఘనంగా నిర్వహణ...



**నర్సీపట్నం, అక్టోబర్-25( అఖండ భూమి ):** నర్సీపట్నం గొలుగొండ మండలాల్లో శుక్రవారం నుండి సోమవారం వరకు నిర్వహించబడుతున్న అఖిలభారత పశుగణన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడటం జరిగిందన్నారు.అయితే ఈ కార్యక్రమాల నిర్వహణ అధ్యక్షతనగా నర్సీపట్నం సహాయ సంచాలకులు డాక్టర్ రాంబాబు ఆధ్వర్యంలో జరపడం జరిగాయి అన్నట్లుగా తెలియపరచడం జరిగింది. అలాగే కార్యక్రమాల్లో భాగంగా నర్సీపట్నం, గొలుగొండ మండలాల్లో గల పరిసర ప్రాంతాల్లో గల గ్రామాల్లో ఉండే వారి నుండి సైతం కార్యక్రమం కు ప్రతి ఒక్కరూ సరైన సహాయ సహకారాలు అందించేవారుగా కనిపించడం పట్ల నిర్వహణగా తలపెట్టిన కార్యక్రమం కు ప్రజలందరి తరఫునుండి మంచి స్పందన లభించింది అన్నట్లుగా కూడా తెలియపరిచారు. ఈ కార్యక్రమం నిర్వహణలో నర్సీపట్నం గొలుగొండ మండలాల డాక్టర్లు, ఆయా సిబ్బంది పాల్గొనడం జరిగిందన్నారు. అయితే కార్యక్రమంలో భాగంగా వైద్యులు,,సిబ్బంది ప్రతి ఇంటింటికి వెళ్లి పశు జాతుల గణాంకాల సేకరణ విషయమై అడిగిన వాటికి పశువులు గల ప్రతి ఇంటి నందు యజమానులు సరైన సమాధానం ఇచ్చేవారుగా సహకరించారని అన్నారు. అయితే వీటిలో భాగంగానే ఈ సందర్భంగా వైద్యులు, సిబ్బంది కూడా ఇళ్ల నందు గల పశువుల యజమానులకు ఇందుకు సంబంధించిన సరైన సూచనలు జాగ్రత్తలు వంటివి కూడా తెలియపరచడం వివరించడం వంటివి కూడా కార్యక్రమంలో జరిగాయినట్లుగా తెలిపారు. అలాగే సోమవారం వరకు జరుగు ఈ పశుగణన కార్యక్రమాలను గ్రామాల ప్రజలందరూ కూడా ప్రతి ఒక్కరు కూడా సద్వినియోగం చేసుకోవాలంటూ కూడా తెలియపరచడం కార్యక్రమంలో జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం సహాయ సంచాలకులు డాక్టర్ రాంబాబు, నర్సీపట్నం గొలుగొండ వైద్యులు డాక్టర్ శిరీష, డాక్టర్ పుష్ప, డాక్టర్ రమేష్, వైద్య సిబ్బంది, గ్రామ స్థానిక ప్రజలు పాల్గొన్నారు అన్నట్లుగా ఈ సందర్భంగా తెలియపరచడం జరిగింది.

# ఎన్ ఏ ఓ బి సమస్యలు సామరస్యపూర్వక పరిష్కారానికి కృషి. జిల్లా యస్పీ తుహిన్ సిన్హా



**యస్ రాయవరం అఖండ భూమి న్యూస్ అక్టోబర్ 25:** మండలంలోని నేవల్ బేస్ (ఎన్ ఏ ఓ బి) సమస్యలు సామరస్య పరిష్కారానికి కృషి చేద్దామని అనకాపల్లి జిల్లా యస్పీ తుహిన్ సిన్హా అన్నారు. శుక్రవారం సాయంత్రం మండలంలో నేవల్ బేస్ ప్రభావిత గ్రామమైన బంగారమ్మపాలెంలో ఆయన పర్యటించారు. నేవల్ నిర్మాణాలను పరిశీలించి, నేవల్ అధికారుల నుండి సమాచారం సేకరించారు. అనంతరం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ ఈ రోజు ఎన్ ఏ ఓ బి ప్రాంత పరిశీలనకు తోటి సిబ్బందితో కలసి వచ్చి పరిశీలించామన్నారు. నేవీ అధికారుల నుండి పూర్తి వివరాలు సేకరించామన్నారు. ప్రభావిత గ్రామమైన బంగారమ్మపాలెం గ్రామస్థులకు పునరావాసం, మత్స్యకారుల బోట్లు షిఫ్టింగ్ చేయడం వంటి అంశాలను కూలంకషంగా చర్చించడం జరిగిందన్నారు. పై అంశాలను జిల్లా కలెక్టర్ తో చర్చించామన్నారు. ప్రభుత్వం కూడ మత్స్యకారుల సమస్యల పరిష్కారం పట్ల సానుకూలంగా ఉన్నట్లు తెలిపారు. సమస్యల పరిష్కార సమయంలో మత్స్యకారులు సంయమనం పాటించి, శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా చూడాలన్నారు. గ్రామంలోని సమస్యలతో పాటు, నేవల్ బేస్ సమస్యల పరిష్కారంలో గ్రామస్థుల సహకారంతో కృషి చేస్తామన్నారు. అందరూ కలసి కూర్చుని సమిష్టి చర్చల ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి తప్ప, ధర్నాలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడరాదని గ్రామస్థులకు తెలిపారు. త్వరలోనే జిల్లా కలెక్టర్ తాను ఇతర అధికారులతో కలసి గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసి సమస్యల పరిష్కార మార్గాన్ని సుగమం చేద్దామన్నారు. యస్పీ తుహిన్ సిన్హా వెంట నర్సీపట్నం ఏ యస్పీ మోహనరావు, యస్ రాయవరం సి ఐ లొద్దు రామకృష్ణ, నక్కపల్లి సిఐ కుమారస్వామి, పాయకరావుపేట సిఐ జి అప్పన్న, యస్ రాయవరం యస్ ఐ విభీషణరావులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి అండర్ 14. బాల బాలికల వాలీబాల్ టోర్నమెంట్





**గొలుగొండ అనకాపల్లి జిల్లా అక్టోబర్ 25 (అఖండ భూమి):** అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం ఏ ఎల్ పురం మేజర్ పంచాయతీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉమ్మడి విశాఖపట్నం జిల్లా స్థాయి అండర్ -14 బాలబాలికల వాలీ బాల్ టోర్నమెంట్ అండ్ సెలక్షన్ ట్రయల్స్ ప్రారంభోత్సవ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. నాగభూషణం గారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ ఆటలు పోటీలకు ఉమ్మడి విశాఖపట్నం జిల్లా 16 నియోజకవర్గాల నుండి నియోజకవర్గ స్థాయిలో గెలుపొందిన బాల బాలికల నుండి ఒక్కొక్క టీమ్ చొప్పున 32 టీమ్స్ రావటం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన గ్రామ సర్పంచ్ శ్రీమతి లోచల.సుజాత ముందుగా సరస్వతి దేవి విగ్రహానికి పూల మాల ఆవిష్కరణ చేసి రిబ్బన్ కట్ చేసి ఆటలుపోటీలను ప్రారంభించటం జరిగింది.అనంతరం వారు మాటలాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు ఆటలు కూడా చాలా అవసరమని చదువు మానసిక వికాసాన్ని ఇస్తే ఆటలు శారీరక ధృఢత్వాన్ని ఇస్తాయని అలాగే ముఖ్యముగా గవర్నమెంట్ జాబ్స్ స్పోర్ట్స్ కోటలో వచ్చే అవకాశం ఉందని తెలియపరిచారు.ఈ కార్యక్రమానికి మండల విద్యా శాఖదికారి ఓ.సత్యనారాయణ,సబ్ ఇన్స్పెక్టర్ తారకేశ్వరరావు యస్.యమ్.సి చైర్మన్ లగుడు వెంకట రాజుల నాయుడు,చోద్యం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పి.శ్రీనివాసరావు,యమ్.పి.టి.సి సభ్యులు చింతల.బుల్లి ప్రసాద్, మరియు పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయులు టి.వి. రమణ, మాధవి మరియు జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కమిటీ సభ్యులు మొదలగు వారు పాల్గొన్నారు.

# గంగపుత్రుల అభివృద్ధి కి కృషి

## గంగపుత్రుల జిల్లా అధ్యక్షులు పుట్ట శివ



**నంద్యాల ప్రతినిధి (అఖండ భూమి) :** గంగపుత్రల అభివృద్ధి కి నా వంతు సహాయ సహకారాలు అందిస్తామని కొత్తగా ఎన్నికైన జిల్లా గంగపుత్రుల జిల్లా అధ్యక్షులు పుట్ట శివ పేర్కొన్నారు. నంద్యాల జిల్లా బెస్త,తెలుగు, గంగపుత్రుల ఆత్మీయ సమ్మేళనము గురువారం నాడు ప్రధానందీశ్వర దేవస్థానము వైయస్సార్ మండపం నందు నిర్వహించారు. ముఖ్య అతిథిగా మార్కెట్ ప్రసాద్ పాల్గొన్నారు .ఆత్మీయ సమ్మేళనంలో,కుల పెద్దలు, కుల బాంధవులు అందరి అభిప్రాయ సేకరణతో నంద్యాల పాత బెస్తసేవ కమిటీని రద్దు చేశారు. నంద్యాల జిల్లా కొత్త కమిటీని ఏర్పాటుచేశారు. జిల్లా అధ్యక్షునిగా పుట్ట శివ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .ఈ సమావేశంలో, డోన్ ప్యాపిలి , వెలుగోడు , బండి ఆత్మకూరు. నంద్యాల. మహానంది. ,పాములపాడు ,గోస్పాడు , రుద్రవరం, ఆర్లగడ్డ. పాణ్యం,సిరివెళ్ల. మహానంది. కుల పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుట్ట శివ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో మండలాల కుల పెద్దలు కలసి జిల్లా అధ్యక్షులు గా నన్ను ఎన్నుకోవడం జరిగిందని అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# పోలీస్ వీరులకు సెల్యూట్ చేద్దాం



## జ్ఞాన భారతి సెక్రటరీ జోహార్ ఖాన్ ఉపాధ్యాయులు వాహనాలకు ఫ్లాగ్ డే స్టిక్కర్స్

**ఇచ్ఛాపురం, అక్టోబర్ 25 (అఖండభూమి):** సమాజంలో శాంతి పద్ధతుల పరిరక్షణ కోసం నిరంతరం తపిస్తూ, ప్రాణాలు సైతం త్యాగం చేయడానికి వెనుకాడని పోలీస్ వీరులకు నిత్యం సెల్యూట్ చేస్తూనే ఉంటామని జ్ఞాన భారతి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సెక్రెటరీ, సీఈవో జోహార్ ఖాన్అన్నారు.పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా శుక్రవారం జోహార్ ఖాన్ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది ద్విచక్ర వాహనాలకు పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవ పోలీస్ ఫ్లాగ్ డే స్టిక్కర్లను అతికించారు . పోలీసు అమరవీరులకు జోహార్ అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా జోహార్ ఖాన్ మాట్లాడుతూ.... పోలీసులు సమాజానికి అత్యుత్తమ సేవలు అందిస్తూ రక్షణ కల్పిస్తూ శాంతి పద్ధతులను కాపాడేందుకు తమ ప్రాణాలను పణంగా పెడతారని అన్నారు. వారి త్యాగ నిరతికి గుర్తుగా నిర్వహిస్తున్న పోలీస్ అమరవీరుల సంస్కరణ వారోత్సవాలను పురస్కరించుకొని వివిధ కార్యక్రమాలను పాఠశాలలో నిర్వహించామని అన్నారు. ఉపాధ్యాయులు వాహనాలు నడిపే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో. ట్రస్టీ వజ్రపు రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఐబి పండా, హెడ్ మిస్ట్రెస్ రషీదా సుల్తానా,మేనేజర్ ప్రమోద్ కుమార్, అదనపు పరిపాలన అధికారిని సయ్యదా సుల్తానా, ట్రాన్స్పోర్ట్ మేనేజర్ అలీమ్ ఖాన్, వ్యాయామ ఉపాధ్యాయులు కైలాష్ పండా, మదీనా తదితరులు పాల్గొన్నారు.



# చితక బాదిన నలుగురిపై కేసు నమోదు

## రాజీవ్.. కిరణ్.. కూనల్. కిరణ్ సాయి లపై 118(1).115(2).. సెక్షన్ లు.. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన వివరాలు..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్: 25 (అఖండ భూమి):** ఆర్మూర్ పట్టణం టీచర్స్ కాలనీకి చెందిన ఇద్దరు యువకులు దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మాలను ధరించారు. ఈనెల 15న. దీక్ష కోసమని బయటికి వెళ్లారు. ప్యాట్ల హనుమాన్ వద్ద బైకు శబ్దం పెద్దగా రావడంతో ఇద్దరు వెనుతిరిగి చూశారు. ఏంది బ్రో బాగా చూస్తున్నావు అని రాజీవ్ కిరణ్ లు అకారణంగా రాయితో మూతిపై. మోకాళ్ళపై కొట్టడంతో గాయాలయ్యాయి. రాజీవ్ కిరణ్ లు వాళ్ల స్నేహితులైన కూనల్. కిరణ్ సాయి లను పిలిపించుకొని బూతు మాటలు తిడుతూ నలుగురు కలిసి టీచర్స్ కాలనీకి చెందిన యువకులను బూతు మాటలు తిడుతూ ఓ యువకునికి వేలిని కొరకడంతో గాయమై రక్తస్రావం ఆర్మూర్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించినట్లు తెలిసింది. గత నెల 15న. సంఘటన జరిగిన సమయంలో తండ్రి అత్యవసర పనిమీద హైదరాబాద్ వెళ్లినట్లు సమాచారం. ఈనెల 22న. బాధితుల తండ్రి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా రాజీవ్. కిరణ్. కూనల్. కిరణ్ సాయి నలుగురి పై సెక్షన్ 118(1).115(2) సెక్షన్ల కింద ఆర్మూర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయినట్లు ఆలస్యంగా తెలిసింది.

అఖండ భూమి

శనివారం 26-10-2024

## బీసీ కులవృత్తుదారులందరికీ రుణాలు మంజూరు చేయాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 25 (అఖండ భూమి):** బీసీ కులవృత్తుదారులందరికీ రుణాలు మంజూరు చేయాలని, చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ వెంకట్ గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం బీసీ కార్పొరేషన్ అధికార ని కలిసి విన్నవించడం జరిగింది. జిల్లాలో బీసీ చేతి వృత్తిదారులు జిల్లా జనాభాలో సగం మందికి పైగా ఉన్నారని అలాంటివారు ఈరోజు వృత్తులు కోల్పోయి వీధిన పడ్డ పరిస్థితి ఉందని, చేతివృత్తి దారులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాపాడాలని డిమాండ్ చేశారు. చేతి వృత్తిదారులకు అర్హులైన వారందరికీ మూడెకరాల భూమిని ఇవ్వాలని ప్రతి వృత్తి దారుడికి 5000 రూపాయల ఆసరా పెన్షన్ ఇవ్వాలని వృత్తి రక్షణ కోసం ఐదు లక్షల రూపాయలు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై భవిష్యత్తులో జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ పథకాన్ని దరఖాస్తులు పెట్టుకున్నారు తప్ప రుణాలు మంజూరు చేయలేదని ఇంకా అనేకమంది లబ్ధిదారులు ఉన్నారని, వారందరికి న్యాయం జరిగే విధంగా చేయాలని ట్రైనింగ్ అయిన వారందరికీ రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 26 కులాలు నాయకులు పాల్గొన్నారు. బీసీ సంఘం నాయకులు శివరాం, విట్టల్, రాజయ్య, మైనుద్దీన్, లక్ష్మణ్, రమేష్, శ్రీనివాస్, నాగరాజు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ శ్రీ జీష్ణు దేవ్ వర్మను మర్యాదపూర్వకంగా కలిసిన

### ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు



**భద్రాచలం,అక్టోబర్ 25 (అఖండభూమి):** భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దివ్య దర్శనానికి శుక్రవారం విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ గౌరవనీయులు శ్రీ జీష్ణు దేవ్ వర్మ ను మర్యాదపూర్వకంగా కలిసిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.అనంతరం ఐటీసీ పిఎస్పిడి వారి సహకారంతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత రక్త పరీక్ష,రక్తహీనత ఉన్నవారికి ఎలక్ట్రో ప్రాసెస్ పద్ధతి ద్వారా ఉచిత చికిత్స కేంద్రాన్ని రాష్ట్ర గవర్నర్ శ్రీ జీష్ణు దేవ్ వర్మ చేతుల మీదగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుతో పాటు ఎంపీ పోరిక బలరాం నాయక్,రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ చైర్మెన్ పోదం వీరయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి పాటిల్,జిల్లా ఎస్పీ రోహిత్ రాజు,ఐటీడీఏ పీవో రాహుల్,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ గౌరవాధ్యక్షులు కాంతారావు,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మెంబర్స్, తదితర అధికారులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లర్లు వద్ద కొనుగోలు లో రైతులను ఇబ్బంది పెడితే ఊరుకోం




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25 (అఖండ భూమి:)** రైస్ మిల్లర్లు వద్ల కొనుగోలు లో రైతులను ఇబ్బంది పెడితే ఊరుకోం అని సిపిఎం జిల్లా కార్యదర్శి కే చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కామారెడ్డి సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో రైస్ మిల్లర్లు వడ్లు కొనుగోలు చేసే విషయంలో రైతులను ఇబ్బంది పెడితే ఊరుకోమని హెచ్చరించారు. ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యాన్ని రాత్రులు ఎండా వాన లెక్కచేయకుండా పాములు తేళ్లతో సహవాసం చేస్తూ ప్రజలకు అన్నం పెడుతున్న రైతుల కష్టాన్ని గుర్తించకుండా తరుగు పేరు తోటి తేమ పేరుతోటి జిల్లాలో ఉన్న రైస్ మిల్లర్లు ఇబ్బందుల గురి చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ఇప్పటికే కామారెడ్డి జిల్లా కలెక్టర్ రైస్ మిల్ లెటర్ తో సమావేశం ఏర్పాటు చేశారని మరోపక్క ఈ ప్రభుత్వం జాలి పడితేనే వడ్లను కొనుగోలు చేస్తామని ఆలోచిస్తుందని దానిని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. వడ్లను కల్లానికి చేరుకున్న తర్వాత వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని జిల్లాలో వాహనాల కొరత గోనెసంచుల కొరత లేకుండా చూడాలని ఆ దిశగా జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.జిల్లాలో ఏ రైతుకు ఇబ్బంది జరిగిన ప్రధానంగా వరి పండించిన రైతులను ఇబ్బందులకు గురి చేస్తే సిపిఎం ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు చేస్తామని ఆయన మరో మారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వెంకట్ గౌడ్, కొత్త నరసింహులు, పాల్గొన్నారు.

## బెల్లంపల్లి సబ్ డివిజన్ పోలీస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరానికి అశేష స్పందన

### అధికసంఖ్యలో పాల్గొన్న యువత :ఏసీపీ రవికుమార్









**బెల్లంపల్లి అక్టోబర్ 25 అఖండ భూమి:** బెల్లంపల్లి పట్టణంలోని పద్మశాలి భవాన్ లో నిర్వహించిన పోలీస్ అమరవీరుల సంస్కరణ వారోత్సవాలు సందర్భంగా రామగుండం కమిషనర్ శ్రీనివాసులు ఆదేశాలమేరకు శుక్రవారం రోజున మెగా రక్తదాన శిబిరాన్ని బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ ప్రారంభించారు. ఈ సందర్బంగా ఏసీపీ మాట్లాడుతూ. ఈ రక్తదాన శిబిర%శీ% లో ఔత్సాహికులు అధిక సంఖ్యలో పాల్గొని రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసినప్రతి ఒక్కరికి పేరుపేరునా అభినందనలు తెలిపారు. ఈ రక్తదాన శిబిరం వల్ల తలస్యమే వ్యాదిగ్రస్తులైన వారికి అలాగే అత్యవసర పరిస్థితుల్లో ప్రమాదాలకు గురైన వారికి ఎంతో ఆపత్కాలంలో ఈ రక్తదాన శిబిరం యూనిట్లు సహాయపడతాయని అయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి సబ్ డివిజన్ పోలీస్ అధికారులు యువకులు తదితరులు పాల్గొన్నారు...

## రైలు కింద పది గుర్తుతెలియని వ్యక్తి ఆత్మ హత్య



**బెల్లంపల్లి అక్టోబర్ 25 అఖండ భూమి :**శుక్రవారం ఉదయం సుమారు 7 గంటల సమయం లో రెచ్ని రైల్వే స్టేషన్ సమీపంలో రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. అతని వయస్సు 50 నుండి 55 సంవత్సరాల మధ్య ఉంటుంది అలాగే తను పసుపు రంగు చొక్కా, గ్రే కలర్ నైట్ ప్యాంట్ ధరించాడు. మృతుడికి ఎడమ భుజంపై పుట్టుమచ్చ ఉంది అలాగే అతని రెండు చేతులపై పచ్చబొట్లు ఉన్నాయి. మరణించిన వ్యక్తి ముఖం నలుపు రంగులో ఉంది. మంచిర్యాల జిఆర్పి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. చనిపోయిన వ్యక్తి గురించి ఎవరికైనా సమాచారం తెలిస్తే ఈ ఫోన్ నంబర్ :8712580664, కు తెలియజేయాలనీ మంచిర్యాల జీపీఆర్ పోలీసులు తెలియజేసారు.

# కరెంటుపై కాంగ్రెస్ కన్ను



2000 సంవత్సరంలో ఉమ్మడి ఏపీ ప్రభుత్వం కరెంటు చార్జీలను పెంచింది. ఈ పెంపుదలను వ్యతిరేకిస్తూ తెలంగాణ రైతాంగం 2010, ఆగస్టు 28వ తేదీన బషీర్‌బాగ్‌లో పెద్ద ఎత్తున ఉద్య మం చేసింది. ఈ ఉద్యమంలో పాల్గొన్న రైతులపై నాటి ప్రభుత్వం కాల్పులు జరిపింది. తత్ఫలితంగా ఎం తోమంది రైతన్నలు తమ ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘోర తప్పిదాన్ని తన కండ్లతో చూస్తూ పార్టీలో కానీ, పదవిలో కానీ కొనసాగలేనని నిర్ణయించుకున్న కల్వకుంట్ల చం ద్రశేఖర్‌రావు (కేసీఆర్) సీమాంధ్ర ప్రభుత్వ చర్యలను వ్యతిరేకించారు. తన డిప్యూటీ స్పీకర్ పదవితో పాటు, టీడీపీకి రాజీనామా చేసి ప్రభుత్వం నుంచి బయటికి వచ్చారు. ఆ తర్వాత 2001లో టీఆర్‌ఎస్ పార్టీని స్థాపించిన సంగతి తెలిసిందే. అలుపెరుగని తెలంగాణ ఉద్యమం, రాష్ట్ర సాధన, రాష్ట్ర ఆవిర్భావ అనంతరం కేసీఆర్ మొదట దృష్టిపెట్టింది కరెంటు మీదనే. అందుకే విద్యుత్ వినియోగంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ స్థానానికి ఎదిగింది. అంతేకాదు, వ్యవసాయంతో పాటు, హైదరాబాద్ లాంటి మహా నగరంలో కూడా 24 గంటల కరెంటు ఇచ్చిన చరిత్ర గత బీఆర్‌ఎస్ ప్రభుత్వానిది. ఇలా ఒక్క విద్యుత్ రంగమే కాదు, అన్నిరంగాల్లోనూ అభివృద్ధి చెందిన తెలంగాణపై కాంగ్రెస్ పాలకుల కన్నుపడింది. రాష్ట్రంలోని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం డిస్కంలను అడ్డుపెట్టుకొని కరెంటును వ్యాపారంగా మార్చితే లాభాలు వస్తాయనే ముందస్తు ప్రణాళికతో ఈఆర్సీకి ప్రతిపాదనలు పెట్టింది. రాష్ట్ర ప్రగతికి అంతరాయం కలుగకుండా చూడవలసిన బాధ్యత ఈఆర్సీపై ఉన్నది. అందుకే, ఈ వ్యాసకర్త అయిన నేను ప్రభుత్వ ప్రతిపాదనలను మన్నించవద్దనే వాదనలను ఈఆర్సీ చైర్మన్ శ్రీరంగారావు ముందు బలంగా వినిపించాను. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటికి కేవలం 7 వేల మెగావాట్ల విద్యుత్ ఉంటే దాన్ని 24 వేల పైచిలుకు మెగావాట్ల సామర్థ్యానికి పెంచిన ఘనత కేసీఆర్ నేతృత్వంలోని గత బీఆర్‌ఎస్ ప్రభుత్వానిది. అంతేకాదు, ట్రాన్స్‌మిషన్ లైన్లతో పాటు లక్షలాది ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటుచేసింది. వేల సంఖ్యలో సబ్‌స్టేషన్లను నిర్మించింది. రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయానికి, పరిశ్రమలకు, గృహాలకు నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేసింది. అలవికానీ హామీలతో, పుట్టెడు అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్‌ను వ్యాపారంగా మార్చి, వినియోగదారుల నుంచి అధిక చార్జీలు వసూలు చేయాలనే పన్నాగాన్ని పన్నుతున్నది. ఈ ప్రయత్నాన్ని నిలువరించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. అభివృద్ధి దిశగా సాగుతున్న తెలంగాణను విచ్ఛిన్నం చేయకుండా కాపాడుకుపోవాలని ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా.

# ఎన్నికల్లో ఎన్ని పోలికలో



అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచారం ఉత్కంఠభరితంగా సాగుతున్నది. అమెరికాలో ఈ మధ్య నెల రోజులు గడిపిన నాకు భారత్, అమెరికాల మధ్య ఎన్నికల ప్రచార తీరులో అనేక పోలికలు ఉన్నట్టుగా అనిపించింది. ఆరోపణలు, ప్రత్యారోపణలు, బురదజల్లడాలు, విషం కక్కడాల వంటివి ఉమ్మడి లక్షణాలుగా భావించవచ్చు. అయితే అక్కడ కొంచెం ఇంకా మర్యాదామన్ననలు పాటిస్తుంటే, ఇండియాలో మాత్రం ప్రత్యర్థిని తక్కువచేసి చూపడానికి హద్దులుండవు. రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌ను మన దేశ ప్రధాని నరేంద్ర మోదీతో సులభంగానే పోల్చవచ్చు. ఇద్దరూ డెబ్బయ్యో వడిలో ఉన్నారు. కాకపోతే ట్రంప్ ఓ నాలుగేండ్లు పెద్ద. మోదీ రోజూ యోగా లాంటివి చేస్తూ ఆరోగ్యంతో ఉంటారు. కానీ, 75 ఏండ్ల ట్రంప్ అంత దిట్టంగా కనిపించరు. ఆసక్తికర విషయం ఏమంటే ట్రంప్, మోదీ ఇద్దరూ ఎన్నికల్లో దేవుని ప్రస్తావన తెస్తారు. ఇక ఎన్నికలకు కొన్ని రోజులే ఉన్నాయి. ఎవరు వైట్‌హౌస్ విజేత అవుతారో అప్పుడే చెప్పగలిగే పరిస్థితి లేదు. ప్రత్యర్థులు ఇద్దరూ చురుకైన వాళ్లే. తక్షణ ప్రతిస్పందనను ఇస్తున్నవాళ్లే. వారి తరహాలోనే నరేం ద్ర మోదీ, రాహుల్‌గాంధీ ముఖాముఖి ఎప్పుడైనా వచ్చే అవకాశం ఉన్నదా అని ఆలోచిస్తే గమ్మత్తుగా అనిపిస్తుంది. వారంత నిశ్చయంగా నిబ్బరంగా ఒకరినొకరు విమర్శించుకుంటూ చర్చను కొనసాగించగలరా? జాతీయత, భద్రత, ప్రజా ప్రాముఖ్యానికి సంబంధించిన అంశాలను వారు చర్చించగలరా? కానీ, ఇద్దరూ అందుకు సిద్ధపడతారని చెప్పలేం. గత లోక్‌సభ ఎన్నికల సమయంలో మోదీని రాహుల్ గాంధీ చర్చకు పిలిచినా ఏమీ జరగలేదు. అమెరికా అధ్యక్ష అభ్యర్థులు ఒకరినొకరు దారుణంగానే తిట్టుకుంటున్నారు. కమలా హ్యారిస్ బైడెన్ కన్నా ఘోరమని, బలహీనురాలు, అసమర్థురాలు అని ట్రంప్ విమర్శిస్తున్నారు. కాగా, కమల తన ప్రత్యర్థిని అబద్ధాలకోరు అంటున్నారు. రాహుల్ గాంధీ, నరేంద్ర మోదీ రెండున్నర గంటల పాటు ఒకే వేదికపై ఏకబిగిన చర్చించగలరా? లోక్‌సభలోనే ఇద్దరూ ముఖాముఖిగా ఎక్కువసేపు కూర్చున్న దాఖలాలు అయితే లేవు. ఇక భారతదేశంలో ఆయా రాష్ట్రాన్ని బట్టి, ప్రాంతాన్ని బట్టి అంశాల ఎంపిక జరుగుతుంటుంది. ప్రసంగాలలో అత్యధిక సమయం అవతలివారిపై బురద చల్లడానికే కేటాయిస్తుంటారు. మిగిలినది ఏదైనా ఉంటే చెంచాలు దానిని విజయవంతంగా పూర్తిచేస్తారు. అమెరికాలోని మీడియా సంస్థలు మన ఛానళ్ల తరహాలోనే తమ తమ పక్షపాత ధోరణులు కలిగి ఉన్నాయి. కమలా హ్యారిస్ 60 నిమిషాల పాటు సీబీఎస్ న్యూస్‌కు ఇంటర్వ్యూ ఇచ్చారు. వండివార్చారని ట్రంప్ ఆరోపిస్తున్నారు. అంతేకాదు కాంగ్రెస్ ముందు విచారణకు సీబీఎస్ న్యూస్‌ను రప్పిస్తానని కూడా బెదిరిస్తున్నారు. ఇక భారతదేశంలోనూ టీవీ చానళ్లు ఏదో ఒక పార్టీ వైపు మొగ్గడం, అత్యధికం పాలక పక్షానికే జై కొట్టడం తెలిసిందే. అతి పురాతన ప్రజాస్వామ్యమైన అమెరికాకు, అతిపెద్ద ప్రజాస్వామ్యమైన భారత్‌కు ఎన్నికల ప్రచా రం విషయంలో చాలా పోలికలున్నాయి. రెం డు దేశాల్లో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం ప్రమాదం లో పడ్డాయనే మాటలు పదేపదే వినిపిస్తుంటాయి. బీజేపీ ఎన్నికల్లో అక్రమాలు చేస్తున్నదని, రాజ్యాంగం మార్చేందుకు ఎత్తుగడలు వేస్తున్నదని కాంగ్రెస్ ఆరోపిస్తుంది. అదే తరహాలో డొనాల్డ్ ట్రంప్ గత ఎన్నికల తీర్పును ఇప్పటికీ ఒప్పుకోనేలేదు. ఇండియాలో లాగే అమెరికాలోనూ తాయిలాలు ప్రకటించే సంస్కృతి బాగానే వర్ధిల్లుతున్నది. సమాజంలోని చిన్న వ్యాపారులు, యువత, మహిళలకు, ఇండ్లు లేనివారికి అన్నీ సమకూరుస్తామని అభ్యర్థులు ఇద్దరు హామీలు గుప్పించేస్తున్నారు. కమల హ్యారిస్ అయితే కొత్తగా వ్యాపారాలు ప్రారంభించే వారికి 50 వేల డాలర్లు రాయితీగా ఇస్తానని వాగ్దానం చేశారు. మొదటిసారిగా ఇల్లు కొంటున్నవారికి 25 వేల వరకు సహాయం అందజేస్తామని చెప్తున్నారు. భారత్‌లో ఎక్కువ ఓట్లు పొందేందుకు పార్టీ నేతలు సరిహద్దుల్లో చొరబాట్లకు మీరు కారణమంటే మీరు కారణమని ఒకరి మీద ఒకరు నిందలు వేసుకోవడం మనం చూస్తుంటాం. ఈ చొరబాటు అనేది బంగ్లాదేశ్‌లోని పరిస్థితుల కారణంగా ఇండియాలోకి శరణార్థులుగా వచ్చిన రోహింగ్యాల చుట్టూనే తిరుగుతుంది. వారు మనదేశంలో భద్రతకు ముప్పుగా పరిణమిస్తున్నారనే వాదనలూ వినిపిస్తుంటాయి. అమెరికా అంతకంటే పెద్ద సమస్యను ఎదుర్కొంటున్నది. చట్ట విరుద్ధమైన చొరబాట్లు బైడెన్ పరిపాలనలో తారస్థాయికి చేరాయని ట్రంప్ ఆరోపిస్తున్నారు. కోటి పది లక్షల మంది కాందిశీకులను ఎలా వెనుక పంపిస్తారని నిలదీస్తున్నా రు. వెనిజులా తదితర దేశాల నుంచి అమెరికాకు నేర స్థులు వలస రావడం వల్ల ఆయా దేశాల్లో నేరాలు తగ్గాయని ఆయన వాదన. ఓట్ల కోసమే డెమొక్రాట్లు కాందిశీకులను రానిస్తున్నారని అంటారాయన. అది చాలదన్నట్టుగా స్ప్రింగ్ ఫీల్డ్‌లో స్థిరపడిన కాందిశీకులు అక్కడి ప్రజలు పెంచుకునే కుక్కలు, పిల్లులను తినేస్తున్నారని వింతైన ధోరణిలో మాట్లాడారు. అయితే ఈ విషయాన్ని మీడియా తిరస్కరించింది. ఈలోగా చొరబాటుదారులు, జంతువులకు సంబంధించిన అనేక మీమ్‌లు సోషల్ మీడియాను ముంచెత్తాయి. ఇక చీలిక రాజకీయాల గురించి ప్రత్యర్థి పార్టీలు ఆరోపించుకోవడమనేది అమెరికాలో, భారత్‌లోనూ ఉన్నది. ఇండియాలో కులవ్యవస్థ అయితే అమెరికా లో జాతి వివక్ష అంశాలుగా ఉంటాయి. కమలా హ్యారిస్ తండ్రి ఆఫ్రో-జమైకన్, తల్లి భారతీయ మూలాలున్న వ్యక్తి. తాను సాధారణ స్థాయి నుంచి పైకి వచ్చానని ఆమె చెప్పుకుంటుంటారు. ట్రంప్ విధానాలు వివక్షపూరితమైనవని, నల్లజాతి వారి పట్ల ఆయనకు వ్యతిరేకత ఉన్నదని, తాను గనుక అమెరి కా అధ్యక్ష పదవిని గెలిస్తే వారందరి సంక్షేమం కోసం విధానాలు, కార్యక్రమాలు తీసుకొస్తానని వాగ్దానం చేస్తున్నారు. మోదీ తాను చాయ్‌వాలా అని గతంలో పదేపదే చెప్పుకున్న సంగతి ఈ సందర్భంగా గుర్తుకు రాక మానదు. ఇలా ఎన్నో పోలికలు ఉన్నట్టుగా కనిపిస్తున్నప్పటికీ భిన్నత్వాలకూ కొదవేం లేదు. అయితే మన దేశంలో ఎన్నికల ఫలితాలు సత్వరమే, అంటే అమెరికా కన్నా చాలా ముందుగా వెలువడుతుంటాయి. ఇది మనం కొద్దిగా గర్వించాల్సిన విషయం. అమెరికా ఇన్నాళ్లయినా ఆ స్థాయికి మాత్రం రాలేకపోయింది.

# ఒమర్ రాష్ట్ర హెూదా సాధించేనా



భారతదేశంలో నూతన కేంద్రపాలిత ప్రాంతమైన జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రిగా కొత్తగా ప్రమాణం చేసిన నేషనల్ కాన్ఫరెన్స్ మూడో తరం నేత ఒమర్ అబ్దుల్లాది ఇతర ముఖ్యమంత్రులెవరికీ లేని అపూర్వ పరిస్థితి. ఎన్నికైన తొలి షేక్ అబ్దుల్లా మనవడు, ప్రస్తుత ఎన్సీ అధ్యక్షుడు, మాజీ సీఎం ఫారూఖ్ అబ్దుల్లా కుమారుడైన 54 ఏండ్ల ఒమర్ కేంద్రపాలిత ప్రాంత ముఖ్యమంత్రిగా ఇటీవల ప్రమాణం చేశారు. ఒమర్ తాత షేక్ అబ్దుల్లా జమ్మూకశ్మీర్ తొలి ముఖ్యమంత్రి. షేక్ మరణానంతరం ఆయన కుమారుడు డాక్టర్ ఫారూఖ్ అబ్దుల్లా (ఇప్పు డు వయస్సు 87) కూడా తండ్రి మాదిరిగానే మూడుసార్లు కల్లోలిత కశ్మీరానికి ముఖ్యమంత్రిగా సేవలందించారు. డాక్టర్ కుమారుడు, మూడో తరం అబ్దుల్లా అయిన ఒమర్ కూడా కశ్మీర్ ప్రత్యేక హెూదా కలిగిన రాష్ట్రంగా ఉన్నప్పుడు ఆరేండ్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. మూడు తరాలకు చెందిన ఈ ముగ్గురు అబ్దుల్లాలు 1948 నుంచి 2015 జనవరి 8 వరకూ దాదాపు 30 ఏండ్లు ముఖ్యమంత్రి పదవిలో రాష్ట్రాన్ని దశ ల్లో పాలించారు. ఇలా ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఒక రాష్ట్రంలో పదవి చేపట్టడం ఇదే మొదటిసారి. ప్రత్యేక సామాజిక, భౌగోళి క పరిస్థితులున్న కశ్మీర్‌లో ఇది సాధ్యమైందని భావించవచ్చు. అయితే, స్వల్పంగా భూభాగం తగ్గిన నూత న కేంద్రపాలిత ప్రాంతం జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రిగా ఒమర్ ఇప్పుడు ఏ ముఖ్యమంత్రికీ లేని ప్రత్యేక సవాళ్లున్నాయి. జమ్మూకశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి (అటానమీ) లేదా ప్రత్యేక హెూదా కల్పించే రాజ్యాంగ అధికరణ 370ను భారత రాష్ట్రపతి ఉత్తర్వుల ద్వారా తొలగించారు. తర్వాత భారత పార్లమెంటు చట్టం ద్వారా జమ్మూకశ్మీర్, లద్దాఖ్‌ను రెండు వేర్వేరు ప్రాంతాలు గా విడదీసి కేంద్రపాలిత ప్రాంతాలుగా మార్చడంతో అక్కడ ఎన్నికలు మొదట ప్రధానాంశమైంది. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ఇటీవల జమ్మూకశ్మీర్ అసెంబ్లీకి ఎన్నికలు జరిపించా రు, 90 మంది సభ్యులున్న అసెంబ్లీలో జమ్మూకశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్‌కు సొంతంగా మెజారిటీ రాకపోవడంతో కాంగ్రెస్ వెలుపలి నుంచి ఇచ్చే మద్దతుతో రాష్ట్ర మాజీ సీఎం ఒమర్ అబ్దుల్లా నేతృత్వంలో ఎన్సీ సర్కార్ అధికారంలోకి వచ్చింది. రాష్ట్ర హెూదా కోల్పోవడంతో ఇదివరకు కశ్మీర్‌కు ఉన్న శాసనమండలి (విధాన పరిషత్తు) కూడా రద్దయింది. దీంతో కశ్మీర్ మంత్రిమండలి సభ్యుల సంఖ్య తగ్గిపోవడంతో మిత్రపక్షమైన కాంగ్రెస్‌కు కోరినన్ని మంత్రి పదవులు ఇవ్వడం సాధ్యం కాదని ఒమర్ తేల్చిచెప్పారు. ఫలితం గా, హస్తం పార్టీ బయటినుంచి మద్దతు ఇవ్వాలని నిర్ణయించింది. కేంద్రపాలిత ప్రాంతంగా మారడం వల్ల ఇలా అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. కేంద్రంలో కాంగ్రెస్ లేదా బీజేపీ ఏది చెలాయిస్తున్నా.. సాధారణ పరిస్థితులు ఉండే ఇతర రాష్ట్రాల్లో సైతం గవర్నర్ల పెత్తనం ఏ స్థాయిలో ఉం టుందో చూస్తూనే ఉన్నాం. ఇక జమ్మూకశ్మీర్‌లో వివాదాస్పద గవర్నర్ జగ్‌మోహన్ నుంచి పలువురు గవర్నర్లు రాష్ట్ర సర్కార్లను సతాయించినవారే. కేంద్ర ప్రభుత్వాల కనుసన్నల్లో మెలుగుతూ బీజే పీ నాయకత్వంలోని కేంద్ర సర్కార్ల ఆదేశానుసారం వారు వ్యవహరించిన తీరు ప్రజలు ఇంకా మరిచిపోలేదు. ఏదైనా కేంద్రపాలిత ప్రాంతంలో అసెంబ్లీ, ముఖ్యమంత్రి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు దాని లెఫ్టినెంట్ గవర్నర్లు ఎలా సీఎంపై పెత్తనం చేయడానికి ప్రయత్నిస్తారో గత కొన్నేండ్లుగా ఢిల్లీలో చూస్తూనే ఉన్నాం. ఆప్ నేత అరవింద్ కేజ్రీవాల్ ముఖ్యమంత్రిగా ఉండగా, ఆ తర్వాత ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్లు తమ అధికారాన్ని ఏ స్థాయిలో చెలాయించారో రుజువు చేశారు. మరి ఈ లెక్కన తీవ్రవాదం, పొరుగు దేశంతో తరచూ ఉద్రిక్తతలు నెలకొనే పరిస్థితులున్న సరిహద్దు ప్రాంతం జమ్మూ కశ్మీర్‌లో లెఫ్టినెంట్ గవర్నర్ వ్యవహారశైలిని బట్టి ఒమర్ అబ్దుల్లా పాలన ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే 370వ అధికరణ పునరుద్ధరించాలని కోరుతూ ఒమర్ అబ్దుల్లా మంత్రివర్గం అసెంబ్లీ తీర్మానం చేయించాలని నిర్ణయించింది. ఈ తీర్మానం కేంద్రపాలిత ప్రాంత శాసనసభ ఆమోదించి లెఫ్టినెంట్ గవర్నర్ ద్వారా కేంద్రానికి పం పితే అది ఎంతవరకు ఆచరణ రూపం దాల్చుతుందో ఊహించడం కష్టం కాదు. అదీగాక, జమ్మూకశ్మీర్‌కు తిరిగి రాష్ట్ర హెూదా ఇవ్వడానికి కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కార్ సుముఖమే గానీ, అది ఎప్పుడు చేస్తా రో చెప్పడం కష్టం. ఇక ప్రత్యేక హెూదా ప్రసాదించే 370 అధికరణ పునరుద్ధరించడానికి జాతీయ పక్షాలు రెండు అనుకూలంగా లేవు. ఇన్ని అననుకూల పరిస్థితుల మధ్య నేషనల్ కాన్ఫరెన్స్ ప్రభుత్వం సజావుగా ముందుకు సాగడానికి ఇంకా ఎన్నో సవాళ్లు కనిపిస్తున్నాయి. 90 మంది ఎన్నికైన ఎమ్మెల్యేలు, గవర్నర్ నామినేట్ చేసిన ఐదుగురు ఎమ్మెల్యేలతో ఏర్పడిన ఈ కేంద్రపాలిత ప్రాంత అసెంబ్లీకి పరిమిత అధికారాలే ఉన్నాయి. లెజిస్లేటివ్ కౌన్సిల్ లేకపోవడంతో ముఖ్యమంత్రి ఇంకా తన క్యాబినెట్‌లోకి తొమ్మిది మందిని మాత్రమే తీసుకునే అవకాశం ఉన్నది. అయితే, ఇప్పటికే ఒమర్ తీసుకున్న కొన్ని నిర్ణయాలు ఆశావహంగా ఉన్నాయి. హిందువుల జనాభా ఎక్కువగా ఉండి, 43 మంది సభ్యులు కలిగి ఉన్న జమ్మూ ప్రాంతం నుంచి తన పార్టీకి చెందిన హిందూ నేత సురీందర్‌సింగ్ చౌదరీని ఉప ముఖ్యమంత్రిగా ఆయన నియమించుకున్నారు. ఇంకా ముస్లింలు కూడా ఒక మోస్తరు సంఖ్యలో ఉన్న ఈ ప్రాంతానికి చెందిన సతీశ్ శర్మ, జావేద్ రాణాకు కూడా క్యాబినెట్‌లో స్థానం కల్పించి మతాలవారీగా సమతూకం పాటించే ప్రయత్నం చేశారు ఒమర్. అయితే, కశ్మీర్‌లో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా తన చెప్పుచేతుల్లో ఉండేవిధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్నది. ఇటీవల ప్రవేశపెట్టిన జమ్మూకశ్మీర్ కేంద్రపాలిత ప్రభుత్వ పరిపాలనా నియమాలు (రెండో సవరణ) 2024 జూలై 12 ప్రకారం లెఫ్టినెంట్ గవర్నర్ అధికారాలు మరింత విస్తృతమయ్యాయి. లెఫ్టినెంట్ గవర్నర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధికారాలు అపరిమితంగా పెరుగుతూ పోయే పాల నావ్యవస్థను కశ్మీర్‌లో ఏర్పాటు చేయడానికి కేంద్ర సర్కార్ ప్రయత్నిస్తున్న క్రమంలో ఒమర్ అబ్దుల్లా సర్కారు ప్రజలకు గాని, దేశానికి గాని చేయగలిగింది పెద్దగా ఏమీ కనిపించడం లేదని రాజకీయ పండితులు అభిప్రాయపడుతున్నారు. కశ్మీర్‌లో కుటుంబ మూలాలున్న తొలి భారత ప్రధాని పండిత నెహ్రూ దగ్గరినుంచి ఆయన మనవడు రాజీవ్‌గాంధీ వరకూ, ఇంకా పీవీ నరసింహారావు, మన్మోహన్‌సింగ్ నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు జమ్మూకశ్మీర్‌పై తమ పట్టును, నియంత్రణను పెంచుకుంటూ పోయా యే గానీ తగ్గించనే లేదు, బీజేపీ ప్రధానులు ఏబీ వాజపేయి, నరేంద్ర మోదీ సర్కార్లదీ ఇదే ధోరణి. ఈ వాస్తవాలను గుర్తించిన ఒమర్ మరి భవిష్యత్తులు జమ్మూకశ్మీర్‌కు కనీసం రాష్ట్ర హెూదా సాధించి నా దాన్ని గొప్ప విజయంగా పరిగణించవచ్చు.




# ఎర్ర చీరలో నేహా హై గ్లామర్ డోస్

తెలుగు చిత్రసీమలో గ్లామర్ లుక్స్‌తో ఆకట్టుకునే నటి నేహా శెట్టి, ఇటీవల తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఫోటో షూట్ తో మరోసారి అభిమానులను మంత్ర ముగ్ధులను చేసింది. ఎర్ర చీరలో రిచ్ లుక్ తో అద్భుతంగా మెరిసిపోతూ, తన సొగసైన ఫోజులతో నేహా ప్రత్యేకంగా ఆకర్షించింది. ""Just me, a little red and a lot of attitude"" అంటూ తన గ్లామర్‌కి కొత్త డెఫినిషన్ ఇచ్చింది. / ఈ ఫోటోషూట్‌లో నేహా రెడ్ కలర్ చీరతో తన యాటిట్యూడ్ ను మరింత హైలైట్ చేసింది. ఆమె ధరించిన మేకప్, జువెలరీ, హెయిర్ స్టైలింగ్ అన్నీ ఆమె అందాన్ని మరింత మెరుగు పరచాయి. మేకప్ ఆర్టిస్ట్ జాస్మిన్, హెయిర్ స్టైలిస్ట్ క్రాఫ్టెడ్ హెయిర్ బై హర్, ఫోటోగ్రాఫర్ అరిఫ్ మిన్హాజ్ చేసిన ఈ అద్భుతమైన కాంబినేషన్‌తో నేహా లుక్ స్టన్నింగ్ గా ఉంది. నేహా తన కెరీర్ లోనే గ్లామర్‌కి ఎంతో ప్రాధాన్యం ఇస్తూ వస్తోంది. 'డీజే టిల్లు'లో రాధిక పాత్రలో ఆమె నటన మాత్రమే కాకుండా ఆమె గ్లామర్ కూడా సినిమాకు పాజిటివ్ రివ్యూస్ తీసుకురావడానికి తోడ్పడింది. ఆ సినిమా తర్వాత ఆమె 'బెదుర్లంక 2012', 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' వంటి చిత్రాలలో కూడా నటించి మెప్పించింది. సినిమాలలో తన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్న నేహా, సోషల్ మీడియాలో కూడా తన ఫ్యాషన్ సెన్స్ తో ఫాలోవర్స్‌ను సంపాదిస్తోంది. తాజా ఫోటో షూట్ లో ఆమె చేసిన స్టన్నింగ్ లుక్ కి సోషల్ మీడియాలో విపరీతమైన స్పందన లభిస్తోంది. వైబ్రెంట్ ఎర్ర చీర ధరించి, బరువైన మేకప్ తో కాకుండా సింపుల్ జ్యూయెలరీతో నేహా చాలా హుందాగా కనిపించింది. ఈ ఫోటోషూట్‌లో నేహా ఫ్యాన్స్ ఆమె గ్లామర్‌ని పొగడ్తలతో ముంచెత్తుతున్నారు.





# పవిట కొంగు జారితే తప్పదులే తంటా



'యానిమల్' చిత్రంతో అనూహ్యంగా పాపులరైన నటి త్రిప్తి దిమ్రీ. ఈ చిత్రంలో ఘాటైన సన్నివేశాల్లో జీవించి యువతరం హృదయాలను కొల్లగొట్టింది. ప్రస్తుతం ఈ బ్యూటీ వరుసగా సీక్వెల్ చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది. ఇవన్నీ రిలీజ్ లకు సిద్ధమవుతున్న వేళ.. త్రిప్తి కిల్లర్ ఫోటోషూట్లు కాకలు పుట్టిస్తున్నాయి. తాజాగా డీప్ పింక్ శారీలో కృతి హొయలు పోయిన తీరు ఇంటర్నెట్ ని షేక్ చేస్తోంది. చీరకు తగ్గట్టుగా అందమైన పింక్ బ్లౌజ్ ను కాంబినేషన్ గా జత చేసిన త్రిప్తీ పవిట కొంగు జారిపోతుంటే సరి చేసుకుంటూ ఫోజులిచ్చింది. ఈ లేటెస్ట్ పోటోషూట్ లో త్రిప్తీ భంగిమలు వేగంగా వైరల్ అయిపోతున్నాయి. మరోవైపు త్రిప్తీ నటించిన సినిమాల పోస్టర్లు టీజర్లు విడుదలవుతూ యువతరంలో వేడి పెంచుతున్నాయి. తాజాగా కార్తీక్ ఆర్యన్ నటించిన భూల్ భూలయ్యా 3 నుంచి కొత్త పాట విడుదలైంది. ఈ సినిమా టైటిల్ ట్రాక్ కొద్ది రోజుల క్రితం విడుదలై అభిమానుల దృష్టిని ఆకట్టుకుంది. ఇప్పుడు ఈ సినిమా మ్యూజిక్ ఆల్బమ్ నుండి రెండవ ట్రాక్ విడుదలైంది. మంగళవారం, మేకర్స్ జానా సంజో నా- రొమాంటిక్ ట్రాక్‌ని విడుదల చేసారు. ఇది కార్తీక్ - త్రిప్తి డిమ్రీ జంటపై చిత్రీకరించిన పాట. ఆదిత్య రిఖారి సాహిత్యాన్ని అందించగా, జానా సంఝో నాను ఆదిత్య రిఖారి- తులసి కుమార్ పాడారు. మ్యూజిక్ వీడియోకి బాస్కో సీజర్ కొరియోగ్రఫీ అందించారు. రంగురంగుల విజువల్స్ కార్తిక్, త్రిప్తి పాత్రలు వారి నడుమ రొమాన్స్ ఆకట్టుకుంటున్నాయి. మ్యూజిక్ వీడియోలో కార్తీక్ వందలాది మంది బ్యాక్‌గ్రౌండ్ డ్యాన్సర్‌లతో కలిసి డ్యాన్స్ చేస్తున్నాడు. విజువల్స్ లో పూల రేకులతో నిండిన పడవలో త్రిప్తీ అతడితో కలుస్తుంది. ఈ పాటలో కార్తీక్ -త్రిప్తి మధ్య కెమిస్ట్రీని అభిమానులు ఇష్టపడుతున్నారు. ఈ జంట అందంగా ఉందని కొందరు వ్యాఖ్యానించారు. భూల్ భూలయ్యా 3 ఈ ఫ్రాంఛైజీలో మూడో చిత్రం కాగా, 2007లో ప్రియదర్శన్ ఈ హారర్ కామెడీ ఫ్రాంచైజీ ని ప్రారంభించారు. మొదటి చిత్రం అక్షయ్ కుమార్ ప్రధాన పాత్రలో ఘోస్ట్‌బస్టర్‌గా నిలిచింది. ప్రస్తుత చిత్రం భూల్ భూలయ్యా 3లో మాధురీ దీక్షిత్ టించారు, విద్యాబాలన్ మంజూలికగా తిరిగి వచ్చింది. అనీస్ బాజ్మీ దర్శకకూడా నత్వం వహించిన ఈ సినిమా ఈ దీపావళికి థియేటర్లలో విడుదల కానుంది. ఇది రోహిత్ శెట్టి సింగం ఎగైన్ తో ఢీకొంటుంది. హారర్-కామెడీ చిత్రంలో కార్తీక్ తన రూహ్ బాబా పాత్రలో మళ్లీ కనిపించనున్నాడు. భూల్ భూలయ్యా 3లో రాజ్‌పాల్ యాదవ్, సంజయ్ మిశ్రా, విజయ్ రాజ్ కూడా నటించారు.



# మరోసారి హీటెక్కించే అందంతో శ్రేయా పాప

తెలుగు సినిమా రంగంలో తొలి అడుగులు వేసినప్పటికీ, తన అసలు గుర్తింపు బాలీవుడ్‌లోనే తెచ్చుకున్న నటి శ్రేయా ధన్వంతరి. నాగ చైతన్య హీరోగా నటించిన "జోష్" చిత్రంలో చిన్న రోల్‌తో ఎంట్రీ ఇచ్చిన ఆమె, తర్వాత సందీప్ కిషన్ సరసన "స్నేహగీతం" సినిమాలో హీరోయిన్‌గా కనిపించింది. తెలుగు సినిమాల్లో ఎక్కువ అవకాశాలు లేక ముంబైకి వెళ్లి మోడలింగ్ కెరీర్ మొదలుపెట్టింది. అక్కడ బాలీవుడ్ లో "వై చీట్ ఇండియా" చిత్రంతో నటిగా నిలదొక్కుకుని మంచి పేరు తెచ్చుకుంది. తన ప్రతిభతో పాటు గ్లామర్‌కు కూడా ప్రాధాన్యత ఇస్తున్న శ్రేయా, ఇటీవల "ది ఫ్యామిలీ మెన్" వెబ్ సిరీస్‌తో డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో పెద్ద హిట్టు కొట్టింది. అలాగే, "గన్స్ అండ్ గులాబ్స్" సిరీస్‌లో నటించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది. సోషల్ మీడియాలోనూ యాక్టివ్‌గా ఉంటూ తరచూ తన ఫాలోవర్లను కొత్తగా ఆకట్టుకుంటున్న శ్రేయా, తన గ్లామరస్ ఫోటోషూట్లతో అభిమానులను మంత్ర ముగ్ధులను చేస్తోంది. తాజాగా ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఫోటో ఒకటి వైరల్ అవుతోంది. తెల్లటి ట్యాంక్ టాప్‌లో తన అందాన్ని హైలెట్ చేస్తూ, కూల్ లుక్‌లో ఉన్న శ్రేయా ఈ ఫోటో ద్వారా తన టాటూను హైలైట్ చేసింది. ఫోటోకు "వైట్ లైస్" అంటూ క్యాప్షన్ పెట్టి, ఫోటోషూట్ బృందాన్ని కూడా ట్యాగ్ చేసింది. ఈ ఫోటో చూసిన నెటిజన్లు, శ్రేయా అందచందాలపై ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇంతకుముందు కూడా శ్రేయా "విమెన్ ఫిట్‌నెస్ ఇండియా" మ్యాగజైన్ కవర్ పేజీ కోసం చేసిన ఫోటోషూట్ సోషల్ మీడియాలో సంచలనంగా మారింది. అలాంటి మరెన్నో ఫోటోషూట్లతో తన ఫ్యాషన్ స్టేట్‌మెంట్‌ను క్రియేట్ చేస్తూ, అభిమానులను తనదైన స్టైల్‌లో ఆకట్టుకుంటోంది. సినిమాలు, వెబ్ సిరీస్‌లు, మోడలింగ్ ఫోటోషూట్లు ఇలా అన్ని రంగాల్లో రాణిస్తూ, సోషల్ మీడియాలోనూ క్రేజ్‌ను మళ్లీ మళ్లీ పెంచుకుంటోంది.





Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559